# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

30 ఏళ్ళ ప్రస్థానం · వార్షికోత్సవం · 1996 - 2026


## విద్యుత్ చౌర్యం చేస్తే...భారీ మూల్యం తప్పదు! : విజిలెన్స్ ఇఇ



చిట్వేలి, ఆగస్టు 25 ప్రభాతవార్త: మీటర్ ద్వారా గృహ అవసరాలకు విద్యుత్తును వాడాలని, అలా కాక ఇతర లొసుగులుతో విద్యుత్తు వినియోగించి చౌర్యానికి పాల్పడితే కేసుల నమోదుతో పాటు, భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని తిరుపతి విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి ప్రభాకర్ అన్నారు. మంగళవారం సాయంత్రం చిట్వేలి విద్యుత్ స్టేషన్ ప్రాంగణంలో ఏఈ బాలకృష్ణతో కలిసి సిబ్బందికి పలు సూచన చేశారు. చిట్వేలి మండల వ్యాప్తంగా వ్యవసాయ ఎస్సీ ఎస్టీ సంబంధిత వర్గాలను మినహాయిస్తే ఉపయోగిస్తున్న విద్యుత్ కంటే తక్కువ రీడింగ్ చూపుతున్నారని తద్వారా పెద్ద మొత్తంలో విద్యుత్ బిల్లుల చెల్లింపుల వ్యత్యాసం కనిపిస్తూ ఉందన్నారు. 28,480 గృహ మీటర్లు ఉన్నాయని జనవరి నుంచి ఆగస్టు వరకు సరాసరి రీడింగ్ 125 యూనిట్లు ఉండాల్సి ఉండగా, 80 యూనిట్లు మాత్రమే ఉన్నదని మిగిలిన 45 యూనిట్లు వాడుతూ ఉన్నప్పటికీ లెక్కల్లో కనిపించడం లేదని జిల్లా యంత్రాంగం నుంచి పూర్తిస్థాయిలో ఒత్తిడి ఉన్నదని అన్నారు. గడిచిన రెండు నెలల్లో సిబ్బందితో దాడులు చేసి చిట్వేలి, ఓబులవారిపల్లి మండలాలలో 300 కేసులు నమోదు చేశామని తెలిపారు. దీనిని గమనిస్తే సుమారు 30 శాతం మంది గృహ వినియోగదారులు దొంగతనంగా విద్యుత్తును వాడుతున్నారన్న అనుమానాలు ఉన్నాయన్నారు. దీనిపై జిల్లా ఎస్‌సి అనుమతులతో ప్రతి గృహాన్ని నిషితంగా పరిశీలి స్తామని, ఎలాంటి లోసుగులు కనిపించిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కేసులు నమోదు చేసి భారీ మొత్తాన్ని జరిమానా విధిస్తామని అన్నారు. ఈ చౌర్యం నిరోధించకపోతే ప్రభుత్వంపై భారం పడి వ్యవసాయానికి, పేదలకు అందిస్తున్న ఉచిత విద్యుత్తు కనుమరుగయ్య ప్రమాదం ఉందని అందరూ గుర్తించి సహకరించాలని విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రభాకర్ కోరారు. కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్వీ క్యాంపస్ స్కూల్‌లో శాశ్వత ఫ్లడ్‌లైట్లు

**- వాలీబాల్ క్రీడాకారిణిలకు మెరుగైన శిక్షణ, మౌలిక వసతులు**
**- శాశ్వత ఫ్లడ్‌లైట్లను ప్రారంభించిన టిటిడి బోర్డు మెంబర్ పనబాకల లక్ష్మీ, శాప్ చైర్మన్**



శాశ్వత ఫ్లడ్‌లైట్లను ప్రారంభిస్తున్న దృశ్యం

తిరుపతి క్రీడ, ఆగస్టు 25 ప్రభాతవార్త: తిరుపతి మహిళా వాలీబాల్ క్రీడాకారిణిలకు ఆగస్టు 16న ఇచ్చిన హామీని అమలు చేసే దిశగా శాప్ చైర్మన్ రవి నాయుడు మరో కీలక అడుగు వేశారు. తిరుపతిలోని ఎస్వీ క్యాంపస్ స్కూల్ వాలీబాల్ కోర్టులో ఏర్పాటు చేసిన శాశ్వత ఫ్లడ్‌లైట్లను మంగళవారం ఆయన ఎస్వీ యూనివర్సిటీ రిజిస్టర్ భూపతి నాయుడు, టీటీడీ బోర్డ్ సభ్యురాలు పనబాకల లక్ష్మీతో కలిసి ప్రారంభించారు. ఆగస్టు 16న శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో తిరుపతి జిల్లాకు చెందిన యువ వాలీబాల్ క్రీడాకారిణులతో రవి నాయుడు ప్రత్యేకంగా ముఖాముఖి సమావేశం నిర్వహించారు.క్రీడాకారిణులతో ఆత్మీయంగా ముచ్చటించి, వారి క్రీడా ప్రస్థానం, శిక్షణలో ఎదుర్కొంటున్న సమస్యలు, భవిష్యత్ లక్ష్యాలను తెలుసుకున్నారు. మెరుగైన శిక్షణ కోసం ఫ్లాడ్ లైట్లుతో కూడిన సింథటిక్ వాలీబాల్ కోర్ట్ కల్పించాలని క్రీడాకారిణిలు కోరారు. క్రీడాకారిణిల అభ్యర్థనలకు సానుకూలంగా స్పందించిన రవి నాయుడు, వారి సమస్యలను పరిష్కరించడంతో పాటు అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని ఆగస్టు 16న హామీ ఇచ్చారు. అందులో భాగంగా ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్ స్కూల్‌లో శాశ్వత ఫ్లడ్‌లైట్లను ఏర్పాటు చేసి, నేడు ప్రారంభించారు. శాశ్వత ఫ్లడ్‌లైట్ల ఏర్పాటుతో క్రీడాకారిణిలకు సాయంత్రం, రాత్రి వేళల్లోనూ నిరంతరంగా శిక్షణ పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు. క్రీడాకారుల అవసరాలకు అనుగుణంగా దశలవారీగా మరిన్ని మౌలిక వసతులు, ఆధునిక క్రీడా సామగ్రి, నాణ్యమైన కోచింగ్ సదుపాయాలను అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. తిరుపతిలో మహిళా వాలీబాల్ క్రీడాకారిణిల కోసం ప్రత్యేక వాలీబాల్ అకాడమీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఆగస్టు 16న ఇచ్చిన హామీని కూడా ఆయన మరోసారి గుర్తుచేశారు. అకాడమీ ద్వారా ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి, వారికి నాణ్యమైన కోచింగ్, ఆధునిక క్రీడా సామగ్రి, మెరుగైన శిక్షణ సదుపాయాలు కల్పించేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. క్రీడాకారులకు ఇచ్చిన హామీలను కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా, ఆచరణలో అమలు చేయడమే శాప్ లక్ష్యమని రవి నాయుడు పేర్కొన్నారు. మహిళా వాలీబాల్ క్రీడాకారిణిలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకువచ్చేలా శాప్ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. శాప్ చైర్మన్ రవి నాయుడుకి తిరుపతి జిల్లా వాలీబాల్ క్రీడాకరణిలు ధన్యవాదాలు తెలిపారు. శాప్ పరిపాలన అధికారి వెంకటరమావత్ నాయక్, శాప్ బోర్డ్ సభ్యులు రమణారావు, రజనీ, పేరం రవీంద్రనాథ్, జగదీశ్వరి పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు వైకాపా రెడీ!

**- సెప్టెంబర్ 5 నుండి 7వ తేదీ వరకు జిల్లాల్లో విస్తృత స్థాయి సమావేశాలు - 8 నుండి 11వ తేదీ వరకు అసెంబ్లీ స్థాయి, 12 నుండి 22వ తేదీ వరకు మండల స్థాయి సమావేశాలు - పార్టీ నేతలకు వైఎస్ జగన్ దిశా నిర్దేశం- చిత్తూరు, పూతలపట్టు నియోజకవర్గాల నుండి హాజరైన ఎంసి విజయానందరెడ్డి, డాక్టర్ సునీల్‌కుమార్‌లు**



చిత్తూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధం అవుతుండటంతో స్థానిక సంస్థల ఎన్నికలకు క్షేత్ర స్థాయిలో పార్టీని సిద్ధం చేయడానికి రాష్ట్ర వైకాపా అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమయాత్తం అయ్యారు. అమరావతిలో మంగళవారం అసెంబ్లీ నియోజకవర్గాల పార్టీ ఇన్‌చార్జీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి చిత్తూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎంసి విజయానందరెడ్డి, పూతలపట్టు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జ్ డాక్టర్ సునీల్‌కుమార్‌లు హాజరయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ పార్టీ నేతలకు స్థానిక సంస్థల ఎన్నికలపై దిశా నిర్దేశం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కచ్చితంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థులు పోటీ చేయాలని స్పష్టం చేశారు. ఈ మేరకు క్షేత్ర స్థాయిలో నాయకులు, కార్యకర్తలను స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం చేయడానికి ఈ క్షణం నుండి పక్కాగా కార్యచరణ చేపట్టాలని ఆదేశించారు. ఈ మేరకు సెప్టెంబర్ 5వ తేదీ నుండి 7వ తేదీల్లో ఎదో ఒక రోజు జిల్లా స్థాయి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించాలని, ఈ సమావేశానికి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అధ్యక్షత వహించాలన్నారు. ఈ సమావేశానికి నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు, పార్టీ నాయకులు హాజరు కావాలన్నారు. అలాగే ఈ సమావేశం అనంతరం సెప్టెంబర్ 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి పార్టీ సమావేశాలు చేపట్టాలన్నారు. ఈ సమావేశాలకు నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జీలు అధ్యక్షత వహించి నియోజకవర్గ పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో స్థానిక సంస్థల ఎన్నికల్లో చేపట్టాల్సిన వ్యూహంపై చర్చించాలన్నారు. అనంతరం సెప్టెంబర్ 12 నుండి 22వ తేదీ వరకు మండల స్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశాలు నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించాలని, ఈ సమావేశంలో పార్టీ గుర్తింపు కార్డులను కార్యకర్తలకు అందజేయాలన్నారు. మండల స్థాయిలో నిర్వహించే పార్టీ సమావేశాలకు నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు కచ్చితంగా హాజరై స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహంపై విస్తృతంగా చర్చించి ఎన్నికల్లో విజయం సాధించే అభ్యర్థుల ఎంపికకు కసరత్తు చేయాలని పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దిశా నిర్దేశం చేశారు.

### కాణిపాకం బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ...
## అధికారుల బృందం పరిశీలన



కాణిపాకం, ఆగస్టు 25 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో జరుగనున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను అధికారుల బృందం మంగళవారం పరిశీలించింది. దేవస్థానంలో సెప్టెంబర్ 14 నుండి అక్టోబర్ 4వ తేదీ వరకు 21 రోజుల పాటు స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు సంతృప్తికర సౌకర్యవంతమైన దర్శనం కల్పించాలన్న ఉద్దేశంతో దేవస్థానం అధికారులు ఏర్పాట్లను చేపట్టారు. ఈ మేరకు ఈ ఏర్పాట్లను అధికారుల బృందం మంగళవారం పరిశీలించింది. దేవస్థానం ఇఓ పెంచల కిషోర్, చిత్తూరు అర్డీఓ శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో చిత్తూరు అగ్నిమాపకశాఖ అధికారి పెద్దిరెడ్డి, చిత్తూరు రూరల్ వెస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్‌నాయుడు, స్థానిక ఎస్ఐ నరసింహులు, ఐరాల తహసిల్దారు రామకృష్ణలు ఆలయ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కాణిపాకంలో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ మేరకు కాణిపాకం ఆలయ క్యూ లైన్లు, ఆలయ మాడ వీధులను వారు పరిశీలించారు. అలాగే కాణిపాకం బస్టాండ్, స్వామి వారు ఊరేగే కాణిపాకం గ్రామ వీధుల్లో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్నిప్రమాదాలు వంటివి హఠాత్తుగా సంభవించినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దుకాణదారులకు అవగాహన కల్పించారు. అలాగే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేపట్టాలని దేవస్థానం అధికారులకు వీరు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఎఇఓ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో తొండమాన్ పురంలో పవిత్రోత్సవాలు



పవిత్రోత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే

శ్రీకాళహస్తి రూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి నియోజకవర్గం ధార్మికతకు నిలయంగా విరాలజిల్లుతుందని శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం తొండమాన్‌పురంలోని టిటిడికి అనుబంధంగా నిర్వహిస్తున్న ఆలయంలో 'పవిత్రోత్సవాలుభక్తి శ్రద్దలతో ప్రారంభ మయ్యాయి. ఈ ప్రారంభోత్సవానికి శాసనసభ్యుడు అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓ వైపు శ్రీకాళహస్తీశ్వరాలయంలో మరో వైపు గుడిమల్లం, ఇంకొక వైపు బొక్కసం పాళెం, ఇంకొక వైపు తొండమాన్‌పురం గ్రామాల్లో చరిత్ర ప్రసిద్ధి చెందిన ఆలయాలతో భక్తి భావం విరాలజిల్లుతుందన్నారు. తన నియోజకవర్గంలో టిటిడి అనుబంధం ఆలయం తొండమాన్‌పురం ఉండటం నియోజకవర్గంలో శైవ,వైష్ణవ ఆలయాలు ఉండటం తన అదృష్టం అన్నారు. నిత్యం పూజలు,వేదమంత్రోచ్చారణతో పునీతమౌ తుందని ఎంఎల్‌ఏ అన్నారు. ఆయనతో పాటు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కామేష్‌యాదవ్, కన్నలి ప్రతాప్‌రెడ్డి, కన్నలి మోహన్ ఉన్నారు. శ్రీకాళహస్తి మండలం తొండమాన్‌పురంలో వెలసిన శ్రీదేవి,భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాల సందర్భంగా మొదటి రోజు భక్తి శ్రద్దలతో పూజలునిర్వహించారు. స్థానిక ఆచారం మేరకు టిటిడి నిర్వాహకులు పవిత్రోత్సవాలను నిర్వహిస్తున్నారు. టిటిడికిఅనుబంధంగా ఉన్న తొండమాన్ పురంలో వెలసిన ఆలయంలో శ్రీదేవి,భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో తిరుమ లేశుని సన్నిధిలో నిర్వహించే ప్రతి ఉత్సవం నిర్వహిస్తున్నారు. మంగళవారం పవిత్రోత్సవాల అంకురార్పరణ కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. సందర్భంగా నాలుగు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలు, పూజలతో పునీతమైన పవిత్రాలను భక్తులకు అందించనున్నట్లు టిటిడి ప్రతినిధి తెలిపారు.ప్రతి ఒక్కరు హాజరై స్వామిని దర్శించుకొని పవిత్రాలను స్వీకరించాలని టెంపుల్ ఇన్స్‌పెక్టర్ సుధీర్ కోరారు.ఈ కార్యక్రమాలను సూపరింటెండెంట్ జ్ఞాన ప్రకాష్, పూజారులు అనందస్వామి, గోపి,బాబు,కృష్ణ తదితరుల పర్యవేక్షణలో నిర్వహించారు. స్థానికులు శేఖర్‌రెడ్డి హాజరయ్యారు.

## పవార్ కుటుంబంతో...బొజ్జల

**-పట్టణ అభివృద్ధికి సూచనలు, సలహాలు ఇవ్వాలన్న ఎమ్మెల్యే**



పవార్ కుటుంబ సభ్యులతో చర్చిస్తున్న బొజ్జల సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి,ఆగస్టు 25 ప్రభాతవార్త: స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయి. బహుశా మున్సిపల్ ఎన్నికలు కూడా జరిగే అవకాశం ఉంది. ఎన్నికలు జరిగితే మున్సిపాలిటి రిజర్వ్ అవుతుందా? జనరల్ అవుతుందా? అనేది తేలాల్సి ఉంది. అయితే మంగళవారం ఉదయం శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సుమారు గంటకుపైగా పవార్ కుటుంబ సభ్యులతో సమావేశం అయ్యారు. ఆ సమావేశంలో నియోజకవర్గ, పట్టణం అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు. ఆ తరువాత ఏకాంతంగా ఆ కుటుంబంతో చర్చలు జరిపారు. అనంతరం శాంతారామ్ రావు జె.పవార్ జయంతి సందర్భంలో ది స్కూల్‌లో ఆయన విగ్రహానికి నివాళ్ళు అర్పించారు. వారి ఇంటిలో కుటుంబ సభ్యులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. అయితే వారితో ఏం మాట్లాడారు? స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఆయన మిలాఖత్ రాజకీయ పరిశీలకుల్లో చర్చనీయాంశంగా మారింది. రాబోవు ఎన్నికల్లో సహాయం కోరారా? లేక ఆ కుటుంబాన్ని మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయమని కోరారా? అనేది చర్చనీ యాంశంగా మారింది. ఆది నుంచి పవార్ కుటుంబం బొజ్జల కుటుంబంతో సన్నిహితంగా ఎన్నికల సమయంలో అనుకూలంగానే ఉంటున్నారు. ఈ సమావేశంలో అంతర్యంపై రక రకాల ఊహాగానాలు సాగుతున్నాయి శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో ప్రజలకు నీతివంతమైన, నిజాయితీతో కూడిన ప్రశాంత సుపరిపాలన అందించిన కుటుంబం పవార్ కుటుంబం. శ్రీకాళహస్తి మూడవ శ్రేణి మున్సిపాలిటిగా ఉన్నప్పటి నుంచి పవార్ కుటుంబానికి చెందిన వారే పరిపాలిస్తూ వచ్చారు. పంచాయతీగా ఉన్నపుడు పి.వి రామచంద్రారావు అధ్యక్షులుగా ఉన్నారు. తరువాత మూడవ శ్రేణి మున్సిపాలిటి అయిన తరువాత జయరామారావు పవర్ చైర్మెన్‌గా ఉన్నారు. ఆయన తరువాత ఆయన సొదరుడు పివి మాదవరావు చైర్మెన్ అయ్యారు. తరువాత మూడు సార్లు జయరామారావు కుమారుడు శాంతారాం జె.పవార్ చైర్మెన్‌గా ఉన్నారు. ప్రత్యక్ష ఎన్నికలు కానీ పరోక్ష ఎన్నికలు కానీ ఆ కుటుంబమే గెలిచేది. నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కళాశాల, రాజకీయాల నుంచి రాష్ట్ర రాజకీయాల్లో అరం గేట్రం చేసినపుడు అప్పటిలో 'శ్రీకాళహస్తి వైట్ హౌస్'గా ప్రఖ్యాతి చెందిన పవార్ కుటుంబంలో పి.వి.మాధవరావు శిష్యుడుగా గుర్తింపు పొందారు. మాధవరావు ఆశీస్సుల కోసం వచ్చే వారు. ప్రస్తుతం కూడా రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలతోనే శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి కలసి ఉంటారని పలువురు పరిశీలకులు భావిస్తున్నారు. శాసనసభ ఎన్నికల తరువాత శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి మొదటి సారి ఏకాంతంగా కలవటంతో స్థానికంగా హాట్‌టాపిక్‌గా మారింది. అయితే శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో ప్రజలకు స్వచ్ఛమైన అవినీతి రహిత పాలన అందించుటకు శాసనసభ్యుడు గెలిచినప్పటి నుంచి ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒక వేళ మున్సిపల్ ఎన్నికలు జరిగితే అవకాశం ఉంటే పవార్ కుటుంబాన్ని ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఏమైనా ఆహ్వానించారా? అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికి పట్టణంలో పవార్ కుటుంబం అంటే ఎంతో గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలో ఎంఎల్ఏ కలయిక, ఏకాంత చర్చలకు ఎన్నో ఊహాగానాలకు అవకాశం కల్పించింది.

## అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు : ఎమ్మెల్యే నెలవల



సూళ్లూరుపేట, ఆగస్టు 25 ప్రభాత వార్త: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో అభివృద్ధి సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కుదిరి గ్రామంలో నిర్వహిఒచిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో పరుగులు తీస్తుందని తెలిపారు. రెండేళ్ల కూటమి పాలనలో ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేశామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుంచి వచ్చే సాయాన్ని అందజేసేందుకు అధికారులు స్థానిక నేతలనుసమన్వయం చేసుకొని పనిచేయాలని సూచించారు. కుదిరి గ్రామంలో ఇంటింటికి వెళ్లి అభివృద్ధి సంక్షేమ గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ప్రజల నుండి వచ్చిన వినత పత్రాలను తీసుకోవడంతో పాటు, ప్రజలు తెలియజేసిన సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చిన్న చిన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ గౌరవ శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ పాల్గొని గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అలాగే గ్రామ ప్రజల సమస్యలు, స్థానికంగా అవసరమైన అభివృద్ధి పనులపై ఆరా తీసి, ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల వద్దకు పాలన తీసుకురావాలనా లక్ష్యంతోనే ఇటువంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు అభివృద్ధి, సంక్షేమం చేస్తున్న ప్రభుత్వాన్ని గుర్తుంచుకొని భవిష్యత్తులో తిరిగి రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మద్దతు పలకవలసిన అవసరం ఉందని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెలిపారు. ప్రజల వద్దకే పాలన. ప్రతి ఇంటికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పాకం వెంకటసుబ్బయ్య, సుధాకర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, కొక్కు శంకరయ్య, సామంత మల్లం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ అభ్యంతరాలపై సమగ్ర విచారణ

**-అర్హులైన అందరికీ ఓటు హక్కు ఉండాలి -కమిషనర్ గంధం చంద్రుడు**



ఎస్ఐఆర్ ప్రక్రియపై అధికారులకు సూచనలు చేస్తున్న కమిషనర్

రేణిగుంట, ఆగస్టు 25 ప్రభాతవార్త: ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితాలోని వివరాల వ్యత్యాసాలు, నమోదుకాని ఓటర్లకు సంబంధించిన అభ్యంతరాలపై మంగళవారం రేణిగుంట ఎంపీడీవో కార్యాలయంలో సమగ్ర విచారణ నిర్వహించారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణ పరిశీలకులు, కార్మికశాఖ కమిషనర్ గంధం చంద్రుడు, ఆర్డీవో భాను ప్రకాష్‌రెడ్డి విచారణ ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఓటర్ల జాబితాలో పేర్లు, తండ్రి పేరు, వయస్సు, పుట్టిన తేదీ తదితర వివరాల్లో నమోదైన వ్యత్యాసాలకు సంబంధించి అందిన అభ్యంతరాలను అధికారులు పరిశీలించారు. సంబంధిత ఓటర్లు సమర్పించిన ఆధార పత్రాలు, ఫోటోలు, వివిధ ధ్రువీకరణ పత్రాలు స్వీకరించి, వాటి ఆధారంగా వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ఆన్లైన్లో నమోదు చేసే విధానాన్ని కమిషనర్, ఆర్డీవో పరిశీలించారు. నమోదుకాని ఓటర్లు, వివరాల్లో వ్యత్యాసాలకు సంబంధించి అందిన ప్రతి అభ్యంతరాన్ని నిబంధనల మేరకుపరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అర్హత కలిగిన ఓటర్ల వివరాలు ఎలాంటి తప్పులు లేకుండా సక్రమంగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విచారణకు హాజరైన వారి నుంచి అవసరమైన ధ్రువపత్రాలను స్వీకరించి, ఒక్కో అంశాన్ని ఆధారాలతో పరిశీలిస్తున్నామని అధికారులు వివరించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని కమిషనర్ గంధం చంద్రుడు, ఆర్డీవో భాను ప్రకాష్‌రెడ్డి తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హత కలిగిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు లభించేలా జాబితా సవరణ చేపట్టాలని సూచించారు. అభ్యంతరాల విచారణ ప్రక్రియను ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, ఎంపీడీవో రవిచంద్ర, పోలింగ్ కేంద్రాల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పీజీసెట్ ఫలితాలు వచ్చాయి... ప్రవేశాలు ఎక్కడ ?

తిరుపతి విద్య, ఆగస్టు 25 ప్రభాతవార్త: పీజీ చదువులో చేరేందుకు పరీక్ష రాసి ఫలితాల కోసం ఎదురుచూసిన విద్యార్థులకు ఇప్పుడు మరో ఎదురుచూపు తప్పడం లేదు. ఏపీపీజీసెట్2026 ఫలితాలు విడుదలై మూడు నెలలు కావస్తున్నా పీజీ మొదటి సంవత్సరం ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రక్రియ మాత్రం ప్రారంభం కాకపోవడంతో విద్యార్థుల్లో తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది. ఏపీపీజీసెట్ 2026 పరీక్షలను మే 8 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించి, మే 29న ఫలితాలు విడుదల చేశారు. ఫలితాలు వచ్చిన వెంటనే కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని ఆశించిన విద్యార్థులకు నెలలు గడుస్తున్నా ఎలాంటి షెడ్యూల్ విడుదల కాకపోవడం నిరాశ కలిగిస్తోంది. ర్యాంకులు వచ్చినా ఏ కళాశాలలో సీటు వస్తుందో, తరగతులు ఎప్పుడు ప్రారంభమవుతాయో తెలియని పరిస్థితి నెలకొంది.ప్రవేశాల ప్రక్రియలో జరుగుతున్న జాప్యం నేరుగా విద్యార్థుల విద్యా సంవత్సరంపైనే ప్రభావం చూపుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పీజీ మొదటి సంవత్సరం తరగతులు ఆలస్యంగా ప్రారంభమైతే మొదటి సెమిస్టర్ సిలబస్‌ను పూర్తి చేయడం, పరీక్షలు నిర్వహించడం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే విద్యా క్యాలెండర్ ఆలస్యమవుతుండగా అధికారులు ఎందుకు స్పందించడం లేదని నిలదీస్తున్నారు. ఉన్నత విద్యలో విద్యార్థులకు సమయానుకూలంగా అవకాశాలు కల్పించాల్సిన అధికార యంత్రాంగం ప్రవేశాల విషయంలో మౌనం వహించడం పట్ల విద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కౌన్సెలింగ్ ఆలస్యం వల్ల పీజీ చదవాలనుకునే విద్యార్థులు ఇతర రాష్ట్రాలు, ప్రైవేట్ కళాశాలల వైపు వెళ్లే పరిస్థితి కూడా ఏర్పడే అవకాశం ఉందని అంటున్నారు.ఇప్పటికైనా కమిషనరేట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అధికారులు స్పందించి పీజీసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రవేశాల ప్రక్రియను త్వరగా పూర్తి చేసి తరగతులను ప్రారంభించడంతో పాటు విద్యార్థుల విద్యా సంవత్సరం వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# స్పెషల్ టెట్‌లో ఇన్ సర్వీస్ టీచర్లకు న్యాయం

## - డిఇఓ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ ఆధ్వర్యంలో



**చిత్తూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త:**
స్పెషల్ టెట్‌లో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులందరికీ న్యాయం చేయాలని, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉపాధ్యాయ సంఘాలతో మాట్లాడాలని డిమాండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట మంగళవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ మాట్లాడుతూ ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెన్ పరీక్షను సత్వరం రద్దు చేయాలని, విద్యాశాఖ చట్టం-2009 సెక్షన్23(1)కి సవరణలు చేపట్టాలని, స్పెషల్ టెట్‌లో అందరికి కామన్‌గా 40 శాతం అర్హత మార్కులు కల్పించాలని, పరీక్షలను కంప్యూటర్ విధానంలో కాకుండా ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలాగే సబ్జెక్టు ఉపాధ్యాయులకు వారి సంబంధిత సబ్జెక్టులోనే పరీక్షలు నిర్వహించాలని, విద్యాశాఖ మంత్రి సత్వరం ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం యుటిఎఫ్ షరతులకు స్పందించకుంటే నియోజకవర్గ కేంద్రాల్లో బుధవారం నుండి బైక్ ర్యాలీలు నిర్వహించి నిరసన వ్యక్తం చేస్తామన్నారు. అనంతరం సెప్టెంబర్ 3వ తేదీ ఛలో డైరెక్టర్ అమరావతి కార్యక్రమం నిర్వహిస్తామని, ఆపై నిరవధిక నిరాహార దీక్షలకు వెళ్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.రెడ్డప్పనాయుడు, ఎం.మణిగండన్‌లు, జిల్లా గౌరవ అధ్యక్షులు సదాశివరెడ్డి, సహాధ్యక్షులు రెహెనా బేగం, డి.ఏకాంబరం, నాయకులు ఎస్పీ భాషా, కత్తి శేఖర్, బి.ఈశ్వర మహేంద్ర, సరిత, ఎం.పార్థసారథి, పంటపల్లి సురేష్, పిసి బాబు, ఎం.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నేత వసంతకుమార్ మృతి

### భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు



**చిత్తూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త:**
గుండెపోటుతో మృతి చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ వసంతకుమార్ పార్థీవ దేహంకు మంగళవారం శోకసంద్రంతో అంత్యక్రియలు నిర్వహించారు. బెంగళూరులో సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందిన వసంతకుమార్ పార్థీవ దేహంను అదే రోజు రాత్రి చిత్తూరు లక్ష్మీనగర్ కాలనీలోని వసంతకుమార్ స్వగృహంకు తీసుకువచ్చారు. బెంగళూరు నుండి చిత్తూరుకు వాహనంలో తీసుకువస్తున్న వసంతకుమార్ పార్థీవ దేహం వద్దకు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు ఎదురుగా బంగారుపాళ్యం వద్దకు వెళ్ళి అక్కడి నుండి వసంతకుమార్ పార్థీవ దేహంతో పాటు చిత్తూరు చేరుకుని నివాళులు అర్పించారు. వసంతకుమార్ పార్థీవ దేహంకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులులు, పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెక్కుడుకుప్పం షణ్ముగరెడ్డి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి సునీల్‌కుమార్ చౌదరిలు నివాళులు అర్పించారు. అలాగే మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ త్యాగరాజులు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కాజూరు బాలాజీ, పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం ఇన్‌ఛార్జీ చల్లాబాబు, చిత్తూరు మాజీ ఎమ్మెల్యే సికె బాబు, ఆయన సతీమణి సికె లావణ్యాబాబు, బీసీ సంక్షేమ సంఘ నాయకులు బుల్లెట్ సురేష్, చిత్తూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జీ ఎంసి విజయానందరెడ్డి తదితరులు వసంతకుమార్ పార్థీవ దేహంకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. వసంతకుమార్‌కు కడసారి వీడ్కోలు చెప్పడం కోసం ఆయన ఇంటి వద్ద వుంచిన వసంతకుమార్ పార్థీవ దేహంకు నివాళులు అర్పించడానికి తెలుగుదేశం పార్టీ నాయకులతో పాటు జనసేన, బిజెపి, వైఎస్‌ఆర్ కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. చిత్తూరు నగర పరిధిలో తెలుగుదేశం పార్టీలో యువతనుఆకర్షించే నాయకుడు వసంతకుమార్ మృతి చెందడం ఆ పార్టీకి తీరని లోటుగా మారనుంది.

## ఎర్ర ఆముదం కాయలు తిని పిల్లలకు అస్వస్థత

### - హుటాహుటిన ఏరియా ఆస్పత్రికి తరలింపు !!

**కుప్పం, ఆగస్టు 25 ప్రభాతవార్త**



ఆటలాడుకునేందుకు వెళ్లిన చిన్నారులు ఏవో పళ్లుగా భావించి ఎర్ర ఆముదం కాయలు తిని అస్వస్థతకు గురయ్యారు. ఇది గమనించిన కుటుంబీకులు వారిని చికిత్స నిమిత్తం హుటాహుటిన కుప్పం ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం చిన్నారుల పరిస్థితి క్షేమంగానే ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు. ఈసంఘటన కుప్పం మండలం ఎస్టీ కాలనీలో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా.. ఎస్టీ కాలనీకి చెందిన పిల్లలు కిరణ్, చందన, లోకియ, నాగవాణి, అజయ్‌తో పాటు మరో బాలుడు ఆడుకునేందుకు వెళ్లి సమీపంలో ఉన్న ఎర్ర ఆముదం కాయలను తినేశారు. ఇంటికి వచ్చాక వీరు అస్వస్థతకు గురికాగా హుటాహుటిన ఆంబులెన్స్ ద్వారా వారిని కుటుంబీకులు కుప్పం ఏరియా ఆస్పత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి చికిత్స అందించారు. పిల్లలు ప్రస్తుతం కోలుకుంటున్నారని క్షేమంగానే ఉన్నారని గ్రామస్తులు తెలిపారు.

## ట్రాక్టర్ బోల్తా పడి బాలుడు దుర్మరణం

**బైరెడ్డిపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త**



తాత ఇంటికి వచ్చిన మనవడు పొలాల వద్ద ట్రాక్టర్ నడుపుతుండగా ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడడంతో మృతి చెందిన సంఘటన మంగళవారం సాయంత్రం ధర్మపురి పంచాయతీ తూర్పుగడ్డ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా.. అన్నమయ్య జిల్లా మదనపల్లి సమీపం దండువారిపల్లి గ్రామంకు చెందిన మనోహర్ కుమారుడు యుగంధర్ (16) ఇంటర్ చదువుతున్నాడు. ఇతను తన తాత అయిన తూర్పుగడ్డ గ్రామంకు చెందిన వెంకటేష్ ఇంటికి వచ్చాడు. మంగళవారం యుగంధర్ తాతవారి పొలాల వద్ద ట్రాక్టర్ నడిపాడు. ఇదే సమయంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడింది. దీంతో యుగంధర్ తీవ్రగాయాలపాలుకాగా చికిత్స నిమిత్తం కుటుంబీకులు అతన్ని పలమనేరు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడని కుటుంబీకులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్సై చందన ప్రియ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తూర్పుగడ్డ గ్రామంలో విషాయ ఛాయలు అలుముకున్నాయి.

## ఆరోగ్య కేంద్రం నూతన భవన ప్రారంభోత్సవం

**పులిచెర్ల, ఆగస్టు 25 ప్రభాతవార్త:**
పులిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం 27వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, అన్ని శాఖల అధికారులు, అనధికారులు, సహాయ సహకారాలు అందించిన దాతలు, శ్రేయోభిలాషులు, గ్రామస్తులు అందర్ని పేరుపేరున ఆహ్వానిస్తున్నామని, దయచేసి అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## భూవివాదం పరిష్కారంకు చర్యలు

### - జాయింట్ కలెక్టర్



**బైరెడ్డిపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:**
మండలంలో గత కొన్నేళ్లుగా జోడు భూముల సమస్యలపై ఉన్న వివాదం పరిష్కారంకై మంగళవారం జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ బైరెడ్డిపల్లిలో పర్యటించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో భూవివాదంపై ఆయన ఇరువర్గాల వారితో చర్చించారు. సమస్యను సానుకూలంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం వివిధ రకాల సమస్యలతో హాజరైన ప్రజలనుంచి వినతిపత్రాలు స్వీకరించారు. అనంతరం మరమ్మత్తులు చేసిన తహశీల్దార్ కార్యాలయంను జెసి ప్రారంభించి ఆవరణలో మొక్కలు నాటారు.

## ఎటిఎం మోసగాడు అరెస్టు



**బంగారుపాళ్యం, ఆగస్టు 25 ప్రభాతవార్త:**
ఎటిఎం కేంద్రాల వద్ద నగదు డ్రా చేసుకోవడానికి వచ్చే అమాయక ప్రజలను మోసం చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు బంగారుపాళ్యం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కత్తి శ్రీనివాసులు తెలిపారు. ఈ నెల 1వ తేదీన కెజి సత్రం ఎటిఎం వద్ద శివనాయుడు అనే వ్యక్తిని మోసం చేసి రూ.15 వేలు ఎటిఎంలో నగదును డ్రా చేశాడు. అలాగే ఈ నెల 16వ తేదీన బంగారుపాళ్యం నందు కరుణాకరన్ అనే వ్యక్తిని మోసం చేసి రూ.15 వేలు ఎటిఎం నుండి డ్రా చేశాడు. ఈ రెండు కేసుల్లో నిందితుడు పలమనేరు మండలం పెంగరగుంట పంచాయతీ బేరుపల్లికి చెందిన దుర్గాప్రసాద్(28)ను మంగళవారం సాయంత్రం అరెస్టు చేసినట్లు తెలిపారు. అలాగే అతని వద్ద నుండి 67 ఎటిఎం కార్డులు, ఒక ద్విచక్రవాహనం, మోసం చేసిన నగదు రూ.30 వేలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. అరెస్టు చేసిన దుర్గాప్రసాద్‌ను రిమాండ్ నిమిత్తం జిల్లా కోర్టుకు హాజరుపరచినట్లు ఇన్స్‌పెక్టర్ తెలిపారు.

## మందుల దుష్ప్రభావాలపై అవగాహన

### - ఐఎఎంఎస్‌ఆర్ క్లీనికల్ మీటింగ్‌లో అపోలో యూనివర్సిటీ డీన్ రమ్యా రామకృష్ణన్

**చిత్తూరుహెల్త్, ఆగస్టు 25 ప్రభాతవార్త:**
మందుల దుష్ప్రభావాలపై విజిలెన్స్ రిపోర్టింగ్ పెరుగుతుండటం ఆరోగ్య రంగంలో సానుకూల పరిణామమని ఐఎఎంఎస్‌ఆర్ డీన్ డాక్టర్ రమ్యారామకృష్ణన్ అన్నారు. అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన క్లినికల్ మీటింగ్‌లో డీన్ డాక్టర్ రమ్యారామకృష్ణన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మకాలజీ విభాగం ఆధ్వర్యంలో మందుల భద్రతకు సమగ్ర పర్యవేక్షణ, అమలులో ఔషధ భద్రత అనే అంశంపై చర్చించారు. ఈ సమావేశంలో డీన్ డాక్టర్ రమ్యా రామకృష్ణన్ మాట్లాడుతూ మందుల వాడకంతో కలిగే రియాక్షన్లపై ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం వుందన్నారు. ప్రతి దుష్ప్రభావంను గుర్తించి బహిర్గతం చేయడం ద్వారా భవిష్యత్తులో మరిన్ని సమస్యలు నివారించవచ్చునన్నారు. సెల్ఫ్ ప్రిస్క్రిప్షన్ అలవాటు ప్రమాదకరమని ఆమె హెచ్చరించారు. వైద్యుల సలహా లేకుండా మందులు వాడకూడదని స్పష్టం చేశారు. ఫార్మకోవిజిలెన్స్ వ్యవస్థ ద్వారా మందుల భద్రతను మెరుగుపరచుకోవచ్చునని, ఈ దిశగా అపోలో సంస్థ తీసుకుంటున్న చర్యలు ప్రసంశనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ శివచంద్రరాజు, డాక్టర్ సచ్చిదనందా ఆడిగ, సీనియర్ రెసిడెంట్ డాక్టర్ సయూత్, డాక్టర్ జయప్రియ, డాక్టర్ దినేష్, డాక్టర్ వి.రాజేష్‌కుమార్ తదితరులు హాజరయ్యారు.

## రైళ్ళలో అక్రమంగా రేషన్ బియ్యం తరలింపు

**పుత్తూరురూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త:**
పుత్తూరు ఆర్‌పీఎఫ్ పరిధిలో రైళ్ళలో అక్రమంగా తరలిస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థ(పీడీఎస్) బియ్యంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో ఎవరూ క్లెయిమ్ చేయని 20 బస్తాల బియ్యం, సుమారు 800 కిలోల బరువుతో స్వాధీనం చేసుకున్నారు. ఆర్‌పీఎఫ్ సీఐ కె.పి.సెబాస్టియన్ పర్యవేక్షణలో ఏఎస్ఐ ఎస్.రవిచంద్రన్, సిబ్బంది వివిధ రైళ్ళలో తనిఖీలు చేపట్టారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని రాణిపేట తహసీల్దార్ ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులకు రసీదుతో అప్పగించారు. పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేయడం చట్ట విరుద్ధమని, అక్రమ రవాణాపై నిరంతరం ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్‌పీఎఫ్ సీఐ తెలిపారు.

# ప్రభుత్వం ఉద్యోగుల హక్కులను కాపాడాలి

### - ఎపిజెఎసిఎ జిల్లా అధ్యక్షుడు హుసేన్
### - తెలంగాణాతో పోల్చితే వేతనాలు తక్కువ
### -28న విజయవాడలో కార్యాచరణ సమావేశం !!



**కుప్పం, ఆగస్టు 25 ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల హక్కులు, ప్రయోజనాలను కాపాడాలని ఎపి జెఎసి అమరావతి జిల్లా అధ్యక్షుడు హుసేన్, కో ఛైర్మన్ సుధాకర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎజిజెఎసిఎ కుప్పం డివిజన్ సమావేశం ఎన్జీఒ భవనంలో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారంకే ఆగస్టు రెండు,మూడు వారాల్లో సమావేశం ఉంటుందని పేర్కొన్నా జరగలేదన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంకే తమ సంఘం పనిచేస్తోందన్నారు. గతంలో సైతం 92రోజుల పోరాటం అనంతరం ప్రభుత్వం రివర్స్ పిఆర్‌సిని వెల్లడించిందన్నారు. ప్రస్తుతం తెలంగాణాలో ప్రభుత్వ ఉద్యోగులతో పోల్చితే ఎపిలో30శాతం వేతనాలు తక్కువగా ఉన్నాయన్నారు. అక్కడి ప్రభుత్వం ఒకశాతం ఇంక్రిమెంట్ సైతం ఇచ్చిందన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు 40వేల కోట్ల బకాయిలు అప్పు ఉంటుందని అంచనా అన్నారు. ఎవరికి ఎంతమేర ఇవ్వాలో ప్రభుత్వం తెలపాలన్నారు. 16,17వేల జీతాలు పొందేవారిని ప్రభుత్వ ఉద్యోగులుగా పేర్కొనడంతో వారికి ప్రభుత్వ పథకాల్లో లబ్ది కలగడం లేదన్నారు. ఆర్టీసీ పరిస్థితి సైతం గందరగోళంగా మారిందన్నారు. రెవెన్యూ శాఖలో సైతం ఇబ్బందులు ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు మరలా టెట్ రాయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఉద్యోగుల సమస్యలపై ఈనెల28న విజయవాడలో కార్యాచరణ సమావేశం జరుగుతుందన్నారు. కుప్పం నుంచి అధిక సంఖ్యలో ఉద్యోగులు హాజరు కావాలని కోరారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి బలరాం, సంఘం నేతలు బాలాజీ రావు, వేణుగోపాల్, శరత్, కృష్ణమూర్తి, జయకుమార్, ఎంసి శ్రీనివాసులు, రాజప్ప తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## పారిశ్రామికవాడను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**కుప్పం, ఆగస్టు 25 ప్రభాతవార్త:**
గుడుపల్లె మండలం పొగురుపల్లి వద్దగల పారిశ్రామిక వాడను మంగళవారం జిల్లా ఎస్పీ తుషార్ డూడీ పరిశీలించారు. ఈ సందర్భంగా కుప్పం డిఎస్పీ పార్థసారథి, రూరల్ సిఐ మల్లేష్ యాదవ్‌తో పారిశ్రామిక వాడలో చేపట్టాల్సిన భద్రత చర్యల గురించి చర్చించారు. పారిశ్రామిక వాడలో ఎలాంటి నేరాలు జరగకుండా అలాంటి పరిశ్రమల ఏర్పాటుకు ఎలాంటి ఆటంకం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈసందర్భంగా డ్రోన్‌ను ఎగరవేసి పారిశ్రామిక వాడలో ఏర్పాటయ్యే పరిశ్రమల ప్రాంతాలను తనిఖీ చేశారు. అనంతరం కుప్పం అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. పలుకేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. నేరాలు, కేసుల పరిష్కారంపై ఆరా తీసి తగు ఆదేశాలు ఇచ్చారు.



## ద్రవిడ వర్సిటీలో ఉమెన్ త్రోబాల్ లీగ్ టోర్నీ

**కుప్పం, ఆగస్టు25 ప్రభాతవార్త :**
జాతీయ క్రీడల దినోత్సవంను పురస్కరించుకుని ద్రవిడ వర్సిటీలో మంగళవారం ఉపకులపతి ఆచార్య ఎంసి మల్లయ్య మహిళల త్రోబాల్ లీగ్ టోర్నీ 2026ను ప్రారంభించారు. ఈసందర్భంగా వి.సి. మాట్లాడుతూ ఆటల పోటీలు విద్యార్థుల మనోధైర్యాన్ని పెంపొందించడంతో పాటు మానసిక స్థితి దృఢత్వంగా ఉండేందుకు దోహదపడతాయన్నారు. ఏటా ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కిరణ్‌కుమార్, చీఫ్ వార్డెన్ ఆచార్య శ్రవణ్‌కుమార్, హెచ్‌ఒడి ఆచార్య విజయవర్ధిని, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్టీసీ సేవలపై ప్రజలకు డిపో మేనేజర్ అవగాహన

**కుప్పం, ఆగస్టు 25 ప్రభాతవార్త:**
మండలంలోని నూలుకుంట మార్గంలో పర్యటించి ఆర్టీసీ డిపో మేనేజర్ రవి నూలుకుంట గ్రామంలో ఆర్టీసీ సేవలు, ప్రయాణీకుల సౌకర్యాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మార్వాడ గ్రామస్తులను సైతం ఆయన కలసి రవాణా వసతి, బస్టాండ్ సేవల గురించి వివరించారు. ప్రజలు కూడా ప్రైవేట్ ట్రావెల్స్‌ను నివారించి ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌టిఐ రాజకుమారి, ఎస్‌డిఐ మణి పాల్గొన్నారు.



## రామకుప్పం ఎస్సైగా మారెప్ప బాధ్యతలు

**రామకుప్పం, ఆగస్టు 25 ప్రభాతవార్త :**
రామకుప్పం నూతన ఎస్సైగా మారెప్ప బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్సైగా పనిచేస్తున్న వెంకటమోహన్ కర్నూలు జిల్లాకు విఆర్‌కు బదిలీ అయ్యారు. చిత్తూరులో విధులు నిర్వహిస్తున్న ఎస్సై మారెప్ప రామకుప్పంకు బదిలీ అయ్యారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.



## చేదెక్కిస్తున్న చక్కెర...లొల్లి పెడుతున్న ఉల్లి

### - పెరుగుతున్న ధరలపై సామాన్యుల ఆవేదన !!

**కుప్పం, ఆగస్టు 25 ప్రభాతవార్త:**
రోజూ రోజుకూ మార్కెట్లలో పెరుగుతున్న వివిధ రకాల నిత్యావసరాలు సామాన్య, మధ్య తరగతి ప్రజలను ఆవేదన కలిగిస్తున్నాయి. ఏరోజు ఏ నిత్యావసర సరుకు, వస్తువు ధర పెరుగుతుందో చెప్పలేని పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. ప్రస్తుతం మార్కెట్లో చక్కెర ధరలు ప్రజలకు చేదెక్కిస్తున్నాయనే చెప్పాలి. కిలో చక్కెర ధర రూ 68-70లు పలుకుతోంది. సామాన్యులు ఇదేం ధరలు బాబోయ్ అంటూ ముక్కున వేలేసుకునే పరిస్థితి ఏర్పడింది. దీనికితోడు వంటకాల్లో నిత్యావసరంగా ఉపయోగించే ఉల్లి ధరలు మాత్రం కొనుగోలు దారులను లొల్లి పెట్టిస్తున్నాయి. కిలో ఉల్లిపాయలు మార్కెట్‌లో నాణ్యతను బట్టి 50-70రూ.ల ధర పలుకుతోంది. ఇక వెల్లుల్లి సంగతి సరేసరి. వెల్లుల్లిపాయలు సైతం కిలో 240-260లు నాణ్యతను బట్టి పలుకుతున్నాయి. ఇటీవలి కాలంలో ఉల్లిధరలు ఎవరూ ఊహించని రీతిలో పెరగడం గమనార్హం. మొన్నటిదాకా కిలో ఉల్లి రూ25కే లభించేది. ప్రస్తుతం నాణ్యతను బట్టి ధర రెండింతలు, మూడింతలు కావడం కొంత ఆందోళన కలిగించే విషయం. ఉల్లిపాయల ఉత్పత్తి పొరుగు రాష్ట్రాల్లో తగ్గడంతోనే ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. కర్నూలు ప్రాంతంలో సాగయ్యే ఉల్లిపాయలు అందుబాటులో వస్తే ప్రస్తుతం ఉన్న ఉల్లిధరలు తగ్గే అవకాశం ఉందని చెబుతున్నారు. ఏది ఏమైనా వివిధ రకాల నిత్యాసరాల ధరలు ఎప్పుడు తగ్గుతాయా అనే ఆశ మాత్రం సామాన్యుల్లో తగ్గడం లేదు.

## వర్షం కోసం సత్యమ్మకు జలాభిషేకం



**బంగారుపాళ్యం, ఆగస్టు 25 ప్రభాతవార్త:**
వర్షాలు కురవాలని బంగారుపాళ్యం నందు నడివీధిలోని సత్యమ్మకు మంగళవారం సాయంత్రం జలాభిషేకం పూజలు నిర్వహించారు. సత్యమ్మకు పసుపుకుంకాలు, ప్రత్యేక పూలతో అలంకరణ నిర్వహించి పూజలు చేపట్టారు. ఇందులో భాగంగా 108 బిందెలతో జలాభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఛైర్మన్ కుమార్‌రాజా, మాజీ సర్పంచ్ ఉమాదేవి కృష్ణమూర్తి, మాజీ ఉప

# శ్రీకాళహస్తిలో అయ్యప్ప స్వామి నూతన ఆలయం

## -నేటి నుంచి కుంబాభిషేకం




శ్రీకాళహస్తి,ఆగస్టు 25 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పట్టణానికి దక్షిణాన నందీ హిల్స్ వద్ద నూతనంగా నిర్మించిన హరిహర సుత అయ్యప్పస్వామి నూతన ఆలయం కుంబాభిషేకం కార్యక్రమాలు ఈ నెల 26 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు.ఇక్కడ ఆలయ నిర్మాణాన్ని శబరిమల అయ్యప్పస్వామి వారి తత్వమసిసేవా సమితి కమిటి నూతన ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో నిర్మించారు.ఆలయ కుంబాభిషేకాన్ని శాంతి బ్రహ్మశ్రీ శంకరం నంబూద్రి పర్యవేక్షణలో నిర్వహించ నున్నారు.శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో మొట్టమొదటి అయ్యప్పస్వామి ఆలయం నిర్మాణంతో మరింత ధార్మిక వాతావరణం చోటు చేసుకోనుంది. బుధవారం ఉదయం గణపతి పూజ, పుణ్యాహావ చనం, పరిషత్తు, పంచగవ్య ప్రాసన,రక్షాబంధన్, దీక్షాధారణ, గోపూజ, యాగశాల ప్రవేశం,అఖండ దీపస్థాపన, మండపారాధనలు, వాస్తుపర్య గ్నికరణ, వాస్తు హోమంతో ప్రారంభమౌతాయని గురువారం మధ్యాహ్నం అయ్యప్పస్వామి విగ్రహాన్ని నాలుగుమాడావీధుల్లో ఊరేగింపు కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. 28 శుక్రవారం ఉదయం 8.30గంటలకు సుమూహూర్తంగా ఖరారు చేసినట్లు కమిటి నిర్వాహకులు వివరించారు. విగ్రహ ప్రతిష్ట,యంత్ర స్థాపన,బింబస్థాపన,శిఖర స్తాపన, మహాపూర్ణాహుతి, మహాకుంబాభిషేకం, గోదృష్టి, కనుదృష్టి, కళాన్యాసం, ప్రథమ దర్శనం అవభృద స్నానం, పండి త సత్కారం,మహాదాశీర్వచనంతోపాటు మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేసినట్లుతెలిపారు. సాయంత్రం రాజుగురుస్వామిచే మహాపడి పూజలు నిర్వహిస్తామన్నారు.

## శివయ్య సన్నిధిలో మీనా పూజలు



**శ్రీకాళహస్తి,ఆగస్టు 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం ప్రముఖ సినీనటి మీనా కుటుంబసభ్యులతో పూజలు జరిపించుకున్నారు.ఆమెకు ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద ఎఇఓ లోకేష్‌బాబు,ఎపిఆర్ఓ రవి వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందియాకె, ఆలయంలో నిర్వహించే మహిమాన్విత పూజలు జరిపించుకున్న వారికి మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.ఆమెకు దేవస్థానం ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, తెలుగుదేశం మహిళా నాయకులు బిరేణుకమ్మ, సుమతమ్మలు స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఆమెకు ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందించారు.

## 26న సర్ పరిశీలనలు వాయిదా



**శ్రీకాళహస్తి,ఆగస్టు 25 ప్రభాతవార్త:**
శ్రీకాళహస్తి పురపాలకసంఘంలో నిర్వహిస్తున్న సర్ అభ్యంతరాల పరిశీలన ఈ నెల 26న నిర్వహించాల్సిన పరిశీలనలను మీలా డినబీ సందర్భంగా వాయిదా వేసినట్లు కమిషనర్ కెవి కృష్ణారెడ్డి మంగళవారం వివరించారు. నియోజకవర్గ పరిధిలోని పోలింగ స్టేషన్ 7374,75,76లకు సంబంధించిన పరిశీలనలను ముందు గానే షెడ్యూల్ ఖరారు చేసామని అయితే మీలాడినబి సందర్భంగా ఆ రోజు నిర్వహించాల్సిన పరిశీనలు వాయిదా వేసినట్లు కమిషనర్ వివరించారు. కాగా మాజీ శాసనసభ్యుడు ఆరోపించినట్లు వారి పేర్లు గల్లంతు కాలేదని వారి పేర్లతో తేడాలను సరిదిద్దుటకే నోటీసులు జారి చేసినట్లు వివరించారు. అంతేతప్ప పేర్లు గల్లంతుకాల ేదన్నారు.సర్‌నోటీసులు అందుకున్న ఓటర్లు బుధవారం హాజరు కావాల్సిన అవసరం లేదన్నారు.

## లా కాలేజీల ఫీజుల దోపిడీపై...ఎన్ఎస్‌యూఐ ఫైర్



**తిరుపతి విద్య, ఆగస్టు 25 ప్రభాతవార్త:**
ఎస్వీ యూనివర్సిటీ పరిధిలోని ప్రైవేట్ లా కాలేజీలు పేద విద్యార్థుల నుంచి నిబంధనలకు విరుద్ధంగా అదనపు ఫీజులు వసూలు చేస్తున్నాయని ఎన్ఎస్‌యూఐ తిరుపతి జిల్లా అధ్యక్షుడు శివబాలాజీ ఆరోపించారు. ఈ మేరకు ఆధారాలతో ఎస్వీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌కు వినతిపత్రం అందజేశారు.బిల్డింగ్ ఫీజు పేరుతో ఒక్కో విద్యార్థి నుంచి రూ.10 వేలు అదనంగా వసూలు చేస్తున్నారని, యూనివర్సిటీ ఫీజు రూ.1,800 ఉండగా కొన్ని కాలేజీలు రూ.3,500 వరకు ఎగ్జామ్ ఫీజు తీసుకుంటున్నాయని తెలిపారు. ఫీజులు భారీగా వసూలు చేస్తున్నప్పటికీ కొన్ని కాలేజీల్లో వేలాది మంది విద్యార్థులకు సరిపడా బాత్రూమ్‌లు వంటి కనీస వసతులు కూడా లేవని విమర్శించారు.అక్రమ ఫీజుల వసూళ్లను అరికట్టి, విద్యార్థుల నుంచి తీసుకున్న అదనపు మొత్తాలను తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని శివబాలాజీ కోరారు. వినతిపై వీసీ సానుకూలంగా స్పందించి, బిల్డింగ్ ఫీజు పేరుతో వసూలు చేసిన రూ.10 వేలను విద్యార్థులకు తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. అలాగే కాలేజీల్లో మౌలిక వసతులపై తనిఖీలు నిర్వహిస్తామని వీసీ స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు.

## జాతీయ క్రీడా దినోత్సవం రోజే క్లస్టర్ సమావేశమా?



**తిరుపతి విద్య, ఆగస్టు 25 ప్రభాతవార్త:**
జాతీయ క్రీడా దినోత్సవం రోజునే వ్యాయామ ఉపాధ్యాయులకు క్లస్టర్ సమావేశం నిర్వహించడంపై రాష్ట్ర మున్సిపల్ పీడీ అసోసియేషన్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆగస్టు 29న నిర్వహించనున్న క్లస్టర్ సమావేశాన్ని వాయిదా వేయాలని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుధీర్ ప్రభుత్వాన్ని కోరారు.తిరుపతి ఎస్వీ ఆర్ట్స్ కాలేజీలో నిర్వహించిన వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశంలో దాసరి సుధీర్ మాట్లాడుతూ, ప్రతి ఏడాది ఆగస్టు 29న దేశవ్యాప్తంగా పాఠశాలల్లో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. క్రీడా కార్యక్రమాలను విద్యార్థులతో నిర్వహించాల్సిన రోజునే వ్యాయామ ఉపాధ్యాయులు క్లస్టర్ సమావేశానికి హాజరుకావాల్సి రావడం వల్ల పాఠశాలల్లో క్రీడా దినోత్సవ నిర్వహణకు ఆటంకం కలుగుతుందని అన్నారు.జాతీయ క్రీడా దినోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని క్లస్టర్ సమావేశాన్ని మరో తేదీకి మార్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఇదే సమయంలో మున్సిపల్ పాఠశాలలకు సంబంధించిన జీవో నంబర్ 84ను రద్దు చేయాలని దాసరి సుధీర్ డిమాండ్ చేశారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రతి పాఠశాలలో పీడీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.

## రామాలయ కుంభాభిషేకానికి ఆహ్వానం



**ఏర్పేడు, ఆగస్టు 25 ప్రభాతవార్త:**
ఏర్పేడు మండలం మన్నసముద్రం గ్రామంలో నూతనంగా నిర్మించిన రాముల వారి ఆలయ కుంభాభిషేక కార్యక్రమానికి డాక్టర్ రెడ్డివారి గురవారెడ్డిని ఆహ్వానం పలికారు. మంగళవారం ఆలయ ధర్మకర్తలు సున్నపు సురేష్ రెడ్డి, సదా శంకర్ నాయుడు, మోహన్ రెడ్డి, సున్నపు వెంకటేష్ రెడ్డి, కొత్తకాలవ జయముని తదితరులు ఆయన స్వగృహంలో కలిసి శాలువాతో సత్కరించి ఆహ్వాన పత్రిక అందజేశారు.మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆర్. శివశంకర్ రెడి తదితరులు పాల్గొన్నారు.

## ఎంసీఏ ఫలితాల్లో స్కిమ్స్ విద్యార్థుల ప్రతిభ



**శ్రీకాళహస్తి రూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త:**
శ్రీకాళహస్తీశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ సైన్సెస్ కళాశాల(స్కిమ్స్ కళాశాల) ఎంసీఏ 3వ సెమిస్టర్ ఫలితాల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరచి సత్ఫలితాలను సాధించినట్లు కరస్పాండెంట్ మిద్దెల హరి మంగళవారం తెలిపారు. పరీక్షలకు హాజరైన వారిలో 90 శాతం ఉత్తీర్ణత సాధించారని కళాశాల కరస్పాండెంట్ మిద్దెల హరి అన్నారు.ఈ ఫలితాల్లో పి.దివ్య ప్రథమ స్థానం, ఎ.కవిత, కె.ప్రీతి ద్వితీయ స్థానం, ఎ.కావ్య తృతీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మిద్దెల హరి మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన ఫలితాలు కళాశాల విద్యా ప్రమాణాలకు నిదర్శనమన్నారు. ప్రిన్సిపాల్ జి. గ్రేతాదేవి మాట్లాడుతూ విద్యార్థు ల కృషి, అధ్యాపకుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారంతోనే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు.

## అదనపు జిల్లా జడ్జి లాలసకు సన్మానం



**శ్రీకాళహస్తి, ఆగస్టు 25 ప్రభాతవార్త:**
శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా జడ్జిగా నియమితులైన లాలసని మంగళవారం మధ్యాహ్నం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జడ్జి లాలస మాట్లాడుతూ తన తల్లి కోరిక మేరకు న్యాయవాద వృత్తిలో కొనసాగుతూనే జడ్జి పరీక్ష రాశానని, తొలిసారిగా జిల్లా జడ్జి హోదాకు ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. న్యాయవాదులు సీనియర్ల మార్గదర్శకత్వం, సూచనలు తీసుకుంటూ ముందుకు సాగితే భవిష్యత్తులో ఎలాంటి కేసునైనా సమర్థవంతంగా వాదించగలరని, వృత్తిలో నిరంతరం నేర్చుకోవడం ముఖ్యమని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆరంభాకం మునిప్రసాద్, కార్యదర్శి తులసీరామ్, సీనియర్ న్యాయవాదులు కన్నలి ప్రభాకర్ రెడ్డి, ఉదయనాథ్, ఈ. ప్రభాకర్ రెడ్డి, భక్తవత్సల నాయుడు, శేఖర్, ఏపీపీ జయసారధి, ఏజీపీ కమల్ కుమార్ తదితర న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## పాము కాటుతో పాడి ఆవు మృతి... కన్నీటిలో రైతు కుటుంబం



**తొట్టంబేడు, ఆగస్టు 25 ప్రభాతవార్త:**
తొట్టంబేడు మండలం చోడవరం గ్రామం లో విషాదం చోటుచేసుకుంది.గ్రా మానికి చెందిన బొర్రా మల్లమ్మకు చెందిన పాడి ఆవు పాముకాటుతో మృతి చెందింది. పొలంలో మేత మేస్తుండగా ప్రమాదవ శాత్తు పాము కాటు వేయడంతో ఆవు అక్కడికక్కడే మరణించింది. పాలు అమ్ముకుని జీవనం సాగిస్తున్న ఆ కుటుంబానికి ఇది తీరని లోటు. సుమారు రూ.80 వేలు విలువ చేసే పాడి ఆవు చనిపోవడంతో కుటుంబం కన్నీరు మున్నీరవుతోంది. కుటుంబ పోషణకు ఆధారమైన ఆవును కోల్పోయామని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబం వేడుకుంటోంది.

# పిల్లల భవిష్యత్తుకు అంగన్వాడీ కేంద్రాలే తొలి మెట్టు



**తిరుపతి విద్య, ఆగస్టు 25 ప్రభాతవార్త:**
చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర ఎంతో కీలకమని ఎంఈఓ బాలాజీ అన్నారు. తిరుపతి అర్బన్ మండలంలోని ఎస్పీజేఎన్ఎం స్కూల్‌లో అంగన్వాడీ కార్యకర్తలకు నిర్వహించిన జ్ఞానజ్యోతి 120 రోజుల శిక్షణ కార్యక్రమం లో భాగంగా ఆరు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలకు మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల పూర్వ ప్రాథమిక విద్య, ఆరోగ్యం, పోషకాహారం, బాలల మెదడు అభివృద్ధి, లింగ వివక్ష, డిజిటలైజేషన్, అంగన్వాడీలో ఇంగ్లీష్ పరిచయం వంటి అంశాలపై శిక్షణ అందించారు. పిల్లల వయసుకు అనుగుణంగా వారికి అవసరమైన అభ్యసన అనుభవాలను అందించడం, పాఠశాలలో చేరే నాటికి విద్యకు సిద్ధంగా ఉండేలా తీర్చిదిద్దే విధానాలను వివరించారు.అంగవైకల్యం ఉన్న పిల్లలను గుర్తించడం, వారికి ప్రత్యేక శ్రద్ధతో విద్య అందించడం, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం వంటి అంశాలపై కూడా కార్యకర్తలకు అవగాహన కల్పించారు. అలాగే చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంత అవసరమో, పోషకాహార లోపం వల్ల కలిగే ప్రభావాలను శిక్షణలో వివరించారు.పిల్లల అభివృద్ధి ఒక్క అంగన్వాడీ కార్యకర్త బాధ్యత మాత్రమే కాదని, తల్లిదండ్రులు, అంగన్వాడీ సిబ్బంది, సమాజం, ఇతర ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసినప్పుడే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని శిక్షణలో పేర్కొన్నారు. చిన్నారుల ఎదుగుదల, ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు కోసం తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు.ముగింపు కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రం బాగుంటే అక్కడి నుంచి ప్రాథమిక పాఠశాలలోకి వెళ్లే పిల్లలు విద్యకు సులభంగా అలవాటు పడతారని తెలిపారు. అంగన్వాడీ దశలోనే పిల్లలలో భాషా నైపుణ్యాలు, సామాజిక ప్రవర్తన, ఆరోగ్య అలవాట్లు, ప్రాథమిక అభ్యసన సామర్థ్యాలు అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేసి ప్రతి చిన్నారి సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో డీఆర్‌పీలుగా ఉపాధ్యాయులు శ్రీనివాస్, అగస్త్య, వినోద్ కుమార్, సూపర్‌వైజర్లు హేమావతి, మాధురి, శ్రీదేవి, సుధారాణి, సీడీపీఓ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## ప్రత్యేక ఓటర్ల జాబితాను పరిశీలించిన పరిశీలకులు



**తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 25 ప్రభాతవార్త:**
167 తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గంలో జరుగుచున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ పరిశీలకులు, కార్మికశాఖ కమిషనర్ గంధం చంద్రుడు మంగళవారం పరిశీలించారు. మంగళవారం మధ్యాహ్నం నగరంలోని పోస్టల్ కాలనీ సచివాలయంలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ ప్రక్రియను నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి ఎం. జయకృష్ణ తో కలిసి పరిశీలించారు. నోటీసులు ఎంతమందికి అందించారు? ఎంతమంది విచారణకు హాజరయ్యారు? తదితర విషయాలను తెలుసుకుని పలు సూచనలు చేశారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా నో మ్యాపింగ్, అనామలీస్ కారణాల చేత నోటీసులు అందిన ఓటర్లు వారికి షెడ్యూల్ చేసిన తేదీన విచారణకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హాజరు కానీ వారు ఎందుకు రాలేదు తెలుసుకుని వారికి తగు సౌకర్యాలు కల్పించి విచారణ పూర్తి చేయాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన 11 డాక్యుమెంట్లలో 1987 కు ముందు జన్మించినట్లయితే వారి స్వంతానికి సంబంధించి ఒక డాక్యుమెంట్, ఆ తరువాత మరియు 02.12.2004 మధ్యన జన్మించినట్లయితే వారి స్వంత డాక్యుమెంట్, తల్లిదండ్రులలో ఎవరిదైనా ఒక డాక్యుమెంట్, 02.12.2004 తరువాత జన్మించినట్లయితే వారి స్వంత డాక్యుమెంట్, తల్లిదండ్రుల ఇద్దరి డాక్యుమెంట్ సమర్పించాలని తెలిపారు. నోటీసులు విచారణలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ పరిశీలనలో డిఆర్ఓ నరసింహులు, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తహసీల్దార్‌సురేష్ బాబు, ఎన్నికల ఉప తహసీల్దార్ సుధాకర్ నాయక్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## శివయ్య సేవలో గాయని మంగ్లీ

**శ్రీకాళహస్తి,ఆగస్టు 25 ప్రభాతవార్త:**



దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని మంగళవారం ప్రముఖ సినీ గాయని మంగ్లీ కుటుంబసభ్యులతో దర్శించుకున్నారు.ఆమెకు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ అనుయాయుడు చందు పరిపాలనా భవనం వద్ద ఆత్మీయ స్వాగతం తెలిపారు.ఆలయం దక్షిణ గోపురం వద్ద ఆలయమర్యాదలతో స్వాగతం పలికారు.స్వామి అమ్మవార్ల అంతరాలయం దర్శనం చేసుకున్నారు. దర్శనానంతరం ఆమెకు మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ఆమెకు చందు స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు.

## శ్రీధర్‌వర్మను సత్కరించిన అభిమానులు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 25 ప్రభాతవార్త:**



శ్రీవెంకటేశ్వర భక్తి ఛానల్ చైర్మెన్‌గా నియమితులైన శ్రీధర్‌వర్మను మంగళవారం శ్రీకాళహస్తిలోని అభిమానులు సత్కరించారు. ఆయన శ్రీకాళహస్తిలోని బొజ్జల కుటుంబానికి అత్యంత సన్నిహితులు. ముఖ్యంగా దివంగత నేత బొజ్జల గోపాకృష్ణారెడ్డితో ఎంతో సన్నిహితంగా ఉండే వారు.ఈనేపథ్యంలో మంగళవారం ఆయన గోపాలకృష్ణారెడ్డి సమాధి వద్ద నివాళులర్పించారు.తరువాత స్థానిక శాసనసభ్యుడు బబొజ్జల సుధీర్‌రెడ్డిని కలసి సత్కరించారు. దుశ్శాలువతో అభినందించారు.అలాగే పలువురు అభిమానులు ఒకే పూల దండలో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీధరవర్మ మాట్లాడుతూ తాను నేడు ఈ స్థాయిలో నిలబడటానికి బొజ్జల కుటుంబ సహాయ సహకారాలు ఎన్నటికి మరులేనన్నారు.ఈ సందర్భంగా శ్రీకాళహస్తి మండల నాయకుడు తాటిపర్తి రవీంద్రరెడ్డి అభినందించారు.

## యుద్ధ ప్రాతిపదికపై పరిష్కరించాలి

### -అధికారులకు ఎంఎల్ఏ బొజ్జల సూచన

**శ్రీకాళహస్తి,ఆగస్టు 25 ప్రభాతవార్త:**




శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో కానీ గ్రామాల్లో ప్రజలు ప్రజాదర్బార్‌లో తనకు అందించే సమస్యలను యుద్ధ ప్రాతిపదికపై పరిష్కరించాలని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం పంచాయతీ రాజ్ అతిథి గృహంలో ఎంఎల్ఏ ప్రజా దర్బార్‌ను నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలు వివిధ సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా పట్టణంలో డ్రైనేజి వ్యవస్థ అధ్వాన్నంగా ఉందని,వార్డుల్లో రోడ్లు ధ్వంసమయ్యాయని,అర్హులకు పెన్షన్లు రాలేదని తమ బిడ్డకు తల్లివడి డబ్బులు పడలేదని, గత పాలకుల నిర్లక్ష్యంతో తమకు పెన్షన్లు రాలేదని,రేషన్ కార్డులకు సంబంధించి రెవెన్యూ అధికారులు స్పందించటం లేదని ఎంఎల్ఏ దృష్టికి తెచ్చారు. శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి మున్సిపల్ కమిషనర్ కెవి కృష్ణారెడ్డి, డిఇఇ రవి ప్రకాష్‌లకు సూచనలు చేస్తూ వెంటనే వార్డుల్లో పర్యటించి ప్రజలు వివరించిన సమస్యలను తమ పార్టీ నాయకులతో కలసి పరిశీలించాలని సూచించారు. వాటిని వెంటనే పరిష్కరించుటకు యుద్ధ ప్రాతిపదికపై పరిష్కరిం చాలని అందుకు సంబంధించిన అంచనాలు రూపొందించాలని ఆదేశించారు. శ్రీకాళహస్తి మునన్సిపాలిటిలో మంచినీటి సమస్య, లైటింగ్,పారిశుద్ధ్యంకు సంబంధించి ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు.

## మీడియా కోఆర్డినేటర్‌కు సత్కారం

**శ్రీకాళహస్తి,ఆగస్టు 25 ప్రభాతవార్త:**
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ కెవి ప్రతాప్‌రెడ్డిని మంగళవారం శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సత్కరించారు. తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళటానికి ఎంతో కృషి చేస్తూ కీలకంగా వ్యవహరిస్తున్న కెవి ప్రతాప్‌రెడ్డి జన్మదిన సందర్భంగా సుధీర్‌రెడ్డి సారధ్యంలో కేక్‌కట్ చేసారు. దుశ్శాలువతో సత్కరించారు. ప్రతి కార్యకర్త పార్టీకి మూల స్థంభాలని వాటిని కాపాడుకుంటూ ప్రోత్సహించటం తన కర్తవ్యం అన్నారు. కెవి ప్రతాప్‌రెడ్డి సేవలు అనిర్వచనీయం అని అభినందించారు.



# శ్రీకాళహస్తి చిత్రపటంలో...శాంతారాంకు ప్రత్యేక స్థానం

**-శాంతారామ్‌రావు జె.పవార్ జయంతి వేడుకల్లో ప్రముఖులు**



శ్రీకాళహస్తి,ఆగస్టు 25 ప్రభాతవార్త: కులమతాలకు అతీతంగా, వర్గ భేదం లేకుండా, వర్గ వైషమ్యాలకు తావు లేకుండా శ్రీకాళహస్తి పురప్రజల సేవలో తరించిన స్వర్గీయ శాంతారాం జె.పవార్‌కు శ్రీకాళహస్తి చిత్ర పటంలో ప్రత్యేక స్థానం ఉంటుందని శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి మంగళవారం నివాళ్ళులు అర్పించారు. మనం అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు చేసే మంచి, సమాజానికి అందించే అభివృద్ధి ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలుపుతుంద నటానికి శాంతారాం ప్రత్యక్ష నిదర్శనం అన్నారు. శ్రీకాళహస్తి పుర ప్రజలకు నిస్వార్ధంగా సేవలు అందించి, శ్రీకాళహస్తి పట్టణాభివృద్ధిలో తమకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్న పవార్ కుటుంబ వారసుడు, శాంతమూర్తి, అజాత శత్రువుగా కీర్తిని గడించిన శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ ఛైర్మన్ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ ఛైర్మన్ గా రాణించారన్నారు. శాంతారాం జె పవార్ జయంతిని పురస్కరించుకొని వారికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ, ఎనిమిది దశాబ్దాల శ్రీకాళహస్తి రాజకీయ చరిత్ర కలిగిన పవార్ కుటుంబం శ్రీకాళహస్తి పట్టణాభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించారని, అలాగే విద్య, ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పవార్ కుటుంబ సభ్యులు పరమేశ్వరరావు వి.పవార్, ముకుంద రావు జె పవార్, జనార్ధన్‌రావు జె పవార్, రాజారాం రావు వి.పవార్, శివశంకర్ రావు వి.పవార్, హేమంత్‌రావు యం గైక్వాడ్, రిటైర్డ్ హెడ్మాష్టర్ సత్యనారాయణ రావు పడోల్కర్, హెచ్..బాబు, మహేశ్వరరావు, దొరబాబు, ఆర్ముగం, ప్రసన్నకుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులు డా.జి.దశరథాచారి, మిన్నల్ రవి, విజయకుమార్ నాయుడు, లక్కమనేని మధుబాబు, షేక్ మహబూబ్ బాషా, డా.యం.ఉమేష్ రావు, సుబ్బయ్య, రవీంద్ర బాబు, షేక్ బషీర్, ఖాదర్, తుపాకుల ప్రసాద్, రవీంద్ర బాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**వైకాపా ఆధ్వర్యంలో :**

శ్రీకాళహస్తి పట్టణంలోని స్కూల్ ఆవరణలో శాంతారామ్ రావు జె. పవార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె కాటంరెడ్డి పవిత్ర ఆధ్వర్యంలో వైకాపా శ్రేణులు,అభిమానులు హాజరై విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శాంతా రామ్ కులం, మతం, వర్గాలకు అతీతంగా అందరినీ ఆప్యాయంగా చేరదీసే వ్యక్తి అని, రాజకీయాలకు అతీతంగా అందరివాడిగా నిలిచారని కొనియాడారు. దేవస్థానం ఛైర్మన్‌గా, మున్సిపల్ ఛైర్మన్‌గా ఎక్కడా అవినీతి మరక లేకుండా పాలన సాగించిన ఘనత ఆయనదేనని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైకాపా ప్రధానకార్యదర్శి ఉన్నం వాసుదేవనాయుడు, కోవి చంద్రయ్య నాయుడ, రత్నంరెడ్డి, శ్రీవారిసురేష్, కంటా ఉదయ్ కుమార్, పటాన్ ఫరీద్, ఆర్కాడ్ శంకర్, గిరిగౌడ్, జుమ్మేష, బావాజీ, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. వీరే కాకుండా పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు హాజరై నివాళులర్పించారు.

# శాస్త్రీయ సాగుతో అధిక దిగుబడులు



రేణిగుంట, ఆగస్టు 25(ప్రభాతవార్త): శాస్త్రీయ సాగు పద్ధతులను అవలంబించడం ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని పలువురు వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు సూచించారు. రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ చైతన్యపురంలోని రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో ఆత్మ, చిత్తూరు జిల్లా సహకారంతో మంగళవారం కిసాన్ మేళా, శాస్త్రవేత్తలు–రైతుల చర్చా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆత్మ పథక సంచాలకులు బి. చంద్రానాయక్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. ప్రసాదరావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి చిట్టిబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత వ్యవసాయ ప్రదర్శనలో ఏర్పాటు చేసిన స్టాళ్లను అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు సందర్శించారు. చంద్రానాయక్ మాట్లాడుతూ రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా ప్రవేశపెట్టిన డ్రం సీడర్‌తో వరి సాగు, డ్రోన్ సాంకేతికతతో పాటు సాగు ఖర్చు తగ్గించే ఆధునిక పద్ధతులను రైతులు వినియోగించుకోవాలని సూచించారు. వ్యవసాయ యాంత్రీకరణకు ఆత్మ ద్వారా అందిస్తున్న రాయితీలను వివరించారు.జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాదరావు మాట్లాడుతూ తక్కువ నీటి వినియోగంతో తక్కువ కాలంలో చేతికొచ్చే ఆరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని, పంటల బీమా చేయించుకోవాలని సూచించారు. పంట, రైతు విశిష్ట సంఖ్య ప్రాధాన్యతను వివరించారు. పశుసంవర్ధక శాఖ అధికారి చిట్టిబాబు పశువుల యాజమాన్యంపై సూచనలు చేశారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు డా.టి. మురళీకృష్ణ, డా.టి. ప్రతిమ, ఎరువుల కేంద్ర సమాచారం డా.ఏ. రామ కృష్ణారావు తదితరులు సమగ్ర సస్యరక్షణ, జీవ ఎరువులు, సమతుల ఎరువుల వినియోగం, నేల–నీటి సంరక్షణ, బిందుసేద్యం, ఉద్యాన పంటల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ పథకం సంచాలకులు షణ్ముగం రసాయన అవశేష రహిత ఆహార ఉత్పత్తి ప్రకృతి వ్యవసాయ ప్రాధాన్యతను వివరించారు.అనంతరం రైతులతో శాస్త్రవేత్తలు చర్చించి వారి సమస్యలకు పరిష్కార మార్గాలు సూచించారు. రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ప్రచురణలను విడుదల చేయడంతో పాటు రైతులకు నారు మొక్కలు, జీవ సంబంధిత పురుగుమందులు, సూక్ష్మ పోషకాల మిశ్రమం, పశువుల ఖనిజ లవణ మిశ్రమం, బ్యాటరీ స్ప్రేయర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి 500 మందికి పైగా రైతులు, రైతు మహిళలు, వ్యవసాయ విద్యార్థులు, అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## వాహనంలో షార్ట్ సర్క్యూట్...తప్పిన పెను ప్రమాదం



తొట్టంబేడు, ఆగస్టు 25 ప్రభాతవార్త: కజారియా టైల్స్ ఫ్యాక్టరీ ఆవరణలో తెల్లవారు జామున ఐషర్ వాహనంలో మంటలు చెలరేగడంతో వాహనం కాలిపోయింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలిసింది. డ్రైవర్ నిద్రమత్తులో ఉండగా మరో డ్రైవర్ గమనించి అప్రమత్తంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది. కర్ణాటక నుండి టైల్స్ లోడింగ్ కోసం కె ఏ 34 డి 4474 నంబర్ గల ఐషర్ వాహనం కజారియా ఫ్యాక్టరీకి వచ్చింది. లోడింగ్ సీరియల్ కోసం రాత్రి వేళ ఫ్యాక్టరీ ఆవరణలో వేచి ఉండగా ఒక్కసారిగా డ్రైవర్ క్యాబిన్‌లో మంటలు చెలరేగాయి.గమనించిన డ్రైవర్, వెంటనే కిందకు దూకి అక్కడే ఉన్న సెక్యూరిటీ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సిబ్బంది మంటలను ఆర్పే ప్రయత్నం చేసినా అప్పటికే క్యాబిన్ పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తొట్టంబేడు ఎస్సై బి బాలకృష్ణ తెలిపారు.షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## ఇకపై ప్రతి మంగళవారం శుభ్రత దినోత్సవం



తిరుమల,ఆగస్టు 25(ప్రభాతవార్త)ప్రతినిధి: శ్రీవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం, నాణ్యమైన ఆహారం అందించేందుకు టిటిడి ఆరోగ్యశాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. ఇకపై ప్రతి మంగళవారం క్లీనింగ్ డే ప్రత్యేకంగా నిర్వహించాలని నిర్ణయించింది. వ్యాపార కార్యకలాపాలు నిర్వహించే దుకాణాల పరిసరాల్లో పేరుకుపోయే వ్యర్థాలు, మురికి తదితరాలను తొలగించి పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి మంగళవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లను మూసివేసి సంపూర్ణంగా శుభ్రం చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

## ఏసీబీ డీఎస్పీ పేరుతో రెండు లక్షలు స్వాహా!

**- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి - తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు**

తిరుపతి క్రైమ్, ఆగస్టు 24 ప్రభాతవార్త: ఏసీబీ డీఎస్పీ పేరుతో విశ్రాంత మున్సిపల్ అధికారిని బెదిరించి నగదు బదిలీ చేయించుకున్న సైబర్ నేరగాళ్లపై అలిపిరి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్‌లో డిప్యూటీ సిటీ ప్లానర్‌గా పనిచేసి పదవీ విరమణ పొందిన తిరుపతికి చెందిన వై. వెంకటరమణకు ఈ నెల 20న గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి తాను ఏసీబీ డీఎస్పీగా పరిచయం చేసుకున్నాడు. బాధితుడు సర్వీసులో ఉన్న సమయంలో లంచాలు తీసుకున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని, రూ.5 లక్షలు చెల్లించకపోతే ఉన్నతాధికారులకు నివేదిక పంపి పెన్షన్ ప్రయోజనాలను నిలిపివేయిస్తామని బెదిరించాడు. నిందితుడి బెదిరింపులకు భయపడిన బాధితుడు వారు సూచించిన ఫోన్ నంబర్‌కు ఆన్‌లైన్ ద్వారా రూ2ల బదిలీ చేశాడు. అనంతరం మిగిలిన రూ.3ల చెల్లించాలంటూ మరుసటి రోజు మరో నంబర్ నుంచి ఫోన్ చేసి వేధించడంతో తాను సైబర్ మోసానికి గురైనట్లు గుర్తించిన బాధితుడు అలిపిరి పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు అలిపిరి పోలీసులు సంబంధిత సైబర్ నేరం, మోసం తదితర వర్తించే చట్టపరమైన సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## చిలుక వాహనంపై నీలకంఠుని రాజసం



శ్రీకాళహస్తి రూరల్,ఆగస్టు 25 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామంలో వెలసిన నీలకంఠుని ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం చిలుక వాహనంపై అన్న పూర్ణసమేత నీలకంఠుడు దర్శన మిచ్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఏర్పాటు చేసిన ఆలయంలో బ్రహ్మోత్సవాలను కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఉత్సవాలను సమయ పాలనతో నిర్వహించుటకు ఎఇఒ హేమామాలిని, చిన్న ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య, దుర్గా ప్రసాద్‌లను నియమించారు. అంతేకాక అలంకారానికి అవసరమైన పూలు అవసరమైనని అందించుటకు ఇఒ వెంకటేశు ఆదేశించారు. దాంతో అలంకారం చక్కగా కన్నుల మిరుమిట్లె కొల్పునట్లు ముస్తాబు చేస్తున్నారు. ఆలయ పూజారి జనార్ధనశర్మ పర్యవేక్షణలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

## క్రీడాకారులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోండి

**-నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ**



తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 25 ప్రభాతవార్త: అమరావతి ఛాంపియన్ షిప్ 2026లో పాల్గొంటున్న క్రీకారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసు కోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం తారకరామ స్టేడియం, క్యాంపస్ స్కూలు, మహిళా విశ్వవిద్యాలయం, శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరుగుతున్న క్రీడా పోటీలను, ఏర్పాట్లను తిరుపతి నగర కమిషనర్ ఎం.జయకృష్ణ సందర్శించారు. వారికి కల్పించిన సౌకర్యాలను క్రీడాకారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని, పారిశుద్ధం, తాగునీరు, విశ్రాంతి, వైద్య సౌకర్యాలు వంటి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చూడాలని అధికారులు ఆదేశించారు. క్రీడల ద్వారా యువతలో ఆరోగ్యకరమైన పోటీతత్వం, నిబద్ధత, క్రమశిక్షణ పెంపొందుతాయని అన్నారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, సానిటరీ సూపర్వైజర్ చెంచయ్య మరియు సిబ్బంది, క్రీడాకారులు ఉన్నారు.

## వరకట్న వేధింపుల కేసులో... నిందితుడికి మూడేళ్ల కఠిన కారాగార శిక్ష

రేణిగుంట, ఆగస్టు 25 ప్రభాతవార్త: వరకట్న వేధింపుల కేసులో నిందితుడికి మూడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధిస్తూ చిత్తూరు ఆరో అదనపు జిల్లా న్యాయస్థానం మంగళవారం తీర్పు వెలువరించింది. గాజులమండ్యం పోలీస్‌స్టేషన్‌లో 2017లో నమోదైన కేసులో నిందితుడు బి. ఉమాపతిపై నేరం రుజువైనట్లు న్యాయస్థానం నిర్ధారించింది. పోలీసుల వివరాల మేరకు.. గాజులమండ్యం పోలీస్‌స్టేషన్ పరిధిలో బి. గుణవతి అలియాస్ కోమతి (21) అనే వివాహిత మహిళను వరకట్నం కోసం వేధించి, 2017 ఏప్రిల్ 18న హత్య చేసినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు ఉమాపతి, అతని తల్లి మునెమ్మపై కేసు నమోదైంది. అప్పటిరేణిగుంట డీఎస్పీ కె.ఎస్.నంజుండప్ప ఆధ్వర్యంలో సాక్షులను విచారించి, ఆధారాలను సేకరించారు. అనంతరం మహిళా పోలీస్‌స్టేషన్ డీఎస్పీ బి. కాటమరాజు నిందితులను అరెస్టు చేసి, దర్యాప్తు పూర్తి చేసి న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారు.ఈ కేసు 389/2018 నంబరుతో చిత్తూరు ఆరో అదనపు జిల్లా న్యాయస్థానంలో విచారణకు వచ్చింది. మంగళవారం తీర్పు వెలువరించిన న్యాయమూర్తి టి. హరిత.. నిందితుడు బి. ఉమాపతిపై భారతీయ శిక్షాస్మృతిలోని 498ఎ సెక్షన్ కింద నేరం రుజువైనట్లు నిర్ధారించారు. దీంతో అతనికి మూడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా రెండు నెలల సాధారణ కారాగార శిక్ష అనుభవించాలని ఆదేశించారు.అయితే భారతీయ శిక్షాస్మృతిలోని 304బి సెక్షన్, వరకట్న నిషేధ చట్టంలోని 3, 4 సెక్షన్ల కింద నమోదైన అభియోగాలు రుజువు కాలేదని న్యాయస్థానం స్పష్టం చేసింది. దీంతో ఆ అభియోగాల నుంచి ఉమాపతిని నిర్దోషిగా ప్రకటించింది. మరో నిందితురాలు ఎ2 మునెమ్మ మృతి చెందడంతో ఆమెపై ఉన్న కేసును న్యాయస్థానం ముగించింది.కేసు దర్యాప్తు దశ నుంచి న్యాయస్థానంలో విచారణ పూర్తయ్యే వరకు సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లి, నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన గాజులమండ్యం పోలీస్‌స్టేషన్ అధికారులు, న్యాయస్థాన విధులు నిర్వహించిన సిబ్బంది, సంబంధిత పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు. వరకట్న వేధింపులకు గురయ్యే బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి పోలీసులను ఆశ్రయించాలని, చట్టపరమైన రక్షణ పొందాలని పోలీసులు సూచించారు.

## రాష్ట్ర సాఫ్ట్ బాల్ జట్టుకు టీ.కమ్మపల్లె విద్యార్థి



పుల్లంపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త : మండల పరిధిలోని టీ కమ్మ పల్లె జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని ఎస్ హామీదా రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ జట్టుకు ఎంపికైనట్లు హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎస్ సిబతుల్లా, ఫిజికల్ డైరెక్టర్ దిగదారి నాగరాజు తెలిపారు, ఇటీవల పుల్లంపేట ఏపీ మోడల్ స్కూల్ లో నిర్వహించిన సాఫ్ట్ బాల్ పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచినందుకు సెలక్టర్లు హమిదాను ఎంపిక చేశారు ఎంపికైన విద్యార్థులు సెప్టెంబర్ నెల 11,12,13, తేదీలలో విజయనగరం జిల్లా బొబ్బిలిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ సాఫ్ట్ బాల్ పోటీలలో వీరు పాల్గొననున్నారు టీ కమ్మపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు విద్యార్థులకు అద్భుతమైన తర్ఫీదు ఇవ్వడంతో ఎంపికయ్యారు హామీద ఎంపికపోవడంతో జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులు జనార్ధన్, గిరిధర్, బుజ్జి, రమణారెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## ఎస్సీ,ఎస్టీ,బీసీ ఓటర్ల జాబితా విడుదల : ఎంపీడీవో



బాలాయపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త: త్వరలో జరగబోవు పంచాయతీల ఎన్నికలకు సంబంధించి ఎస్సీ ఎస్టీ బీసీ ఓటర్ల జాబితాను స్వర్ణ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రచురించామని ఎంపీడీవో నారాయణ తెలిపారు. మండలంలోని 24 పంచాయతీలకు సంబంధించి ఓటర్ల జాబితా విడుదల చేసి అందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్లను రెడ్ మార్కుతో గుర్తించామని తెలిపారు. అభ్యంతరాలు ఉంటే ఈ నెల 26వ తేదీ నుండి 28వ తేదీ లోపల తెలపాలని తెలిపారు. పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఓటర్ల జాబితాను అందరూ పరిశీలించుకోవాలని తెలిపారు.

## సోలార్ విద్యుత్ దీపాల వితరణ



బాలాయపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త: కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్)లో భాగంగా ఇండస్ కాఫీ ప్రైవేట్ లిమిటెడ్ వారు స్థానిక నిమ్మ, చీని పరిశోధనా స్థానంనకు సుమారు మూడు లక్షల విలువైన 10 సోలార్ విద్యుత్ లైట్ స్థంభాలు వితరణగా ఇచ్చారు. నిమ్మ, చీని పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త (ఉద్యాన) డా. పి.శ్యామ్ సుందర్‌రెడ్డి ఈ విషయాన్ని వెల్లడించారు. అదే విధంగా స్థానిక పెరియవరం లోని కృషి విజ్ఞాన కేంద్రంనకు 5సోలార్ విద్యుత్ లైట్ స్థంభాలు బాహుకరించారని తెలిపారు. డా.వై.యస్. ఆర్.ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.కె.దనుంజయ రావు చేతుల మీదుగా ప్రారంబించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వ విద్యాలయ అధికారులు రిజిస్టర్ డా. ఎమ్.మాధవి, డైరెక్టర్ ఆఫ్ రీఛార్జ్ డా. యస్. సూర్య కుమారి, విస్తరణ అధికారి డా. సి.హెచ్. రూత్, రాయలసీమ జోన్ పర్యశోధనా అధికారి డా.బి. గోవిందరాజు, డా. ఎమ్.రామయ్య, డా. ప్రతాప్ పాల్గొన్నారు. డాక్టర్ వైయస్సార్ విశ్వవిద్యాలయం ఉపకళపతి డా. కె.దనుంజయరావు ప్రారంభిం చారు. ఇండస్ కాఫీ ప్రైవేట్ లిమిటెడ్ అధికారులు అయిన తరఫ్దార్ డైరెక్టర్ రవి గౌడ, డైరెక్టర్, పి.మహేష్, చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్ రమేష్, హెచ్ ఆర్ మేనేజర్‌లకు ఉద్యాన విశ్వవిద్యాలయం తరపున ధన్యవాదాలు తెలియచేసారు.

## ముగిసిన జ్ఞాన జ్యోతి శిక్షణ



బాలాయపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు ఫౌండేషన్ అక్షరాస్యత కార్యక్రమం ఐసిడిఎస్ సిడిపిఓ శంషాద్ బేగం నిర్వహించారు. జ్ఞానజ్యోతి మూడు రోజుల శిక్షణ కార్యక్రమం నేటితో ముగిసినట్లు ఆమె తెలిపారు. ఆమె మాట్లాడుతూ పిల్లల శారీరక అభివృద్ధి, మేధాభివృద్ధి, బాషా, అక్షరాస్యత, సౌందర్య సామజిక అభివృద్ధిలపై శిక్షణ ఇచ్చారు. పిల్లలు చిత్రాలను గుర్తించడం, వాక్యాలను అర్థం చేసుకొనేలా చూడాలన్నారు. పిల్లల్లో ప్రాథమిక నైపుణ్యాలు పెంపొందించాల న్నారు. చిత్రాలతో బోధన చేయడంవల్ల వారికి గుర్తు ఉంటుందన్నారు. డీఆర్పీలు పి.వి. రత్నయ్య, ఎం.శ్రీనివాసులు ఈ శిక్షణ ఇచ్చారు. పలు సూచనలు చేసారు. సిడిపిఓ మాట్లాడుతూ చిన్నారుల్లో నైపుణ్యం పెంచేందుకు ఈ జ్ఞానజ్యోతి శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చిన్నారులకు బోధన చేసే సమయంలో ఆసక్తికర రీతిలో బోధన చేయడం వల్ల వారి మెదడు చురుగ్గా ఉంటుందన్నారు. ప్రధానంగా ఈక్రమంలో మానసిక, శారీరక ఎదుగుదల అంశాలపై శిక్షణ ఇచ్చారు. అంగన్వాడీ వృత్తిపర నైపుణ్యాలు పెంపొందించడం, శిశువుల ఆరోగ్యం, పోషణపై, గర్భిణులు, బాలింతల సేవలపై అవగాహన కల్పించడం జరిగింది. చిన్నారులకు సెల్ ఫోన్ అలవాటు వద్దన్నారు. ఈ శిక్షణలో సూపెర్వైజర్ శేషమ్మ, డీఆర్పీ చలపతి, ఎం.శ్రీనివాసులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## 28వ తేదీ వరకు అభ్యంతరాలు తెలపవచ్చు

బాలాయపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త: పంచాయతీ ఎన్నికలకు సంబంధించి స్వర్ణ గ్రామ కార్యాలయాలు, సంబంధిత పంచాయతీ కార్యాలయం వద్ద ఎస్సీ,ఎస్టీ, బీసీ ఓటర్ల జాబితా విడుదల చేసినట్లు ఎంపీడీవో గుణశేఖర్ రెడ్డి తెలిపారు. ఓటర్ల జాబితాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల వివరాలను రెడ్ మార్కుతో సూచించి విడుదల చేసినట్లు వివరించారు. ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే ఈనెల 26వ తేదీ నుండి 28వ తేదీ తెలపోవచ్చని చెప్పారు.

## వేగవంతంగా ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియ



తడ,ఆగస్టు 25 ప్రభాతవార్త: ఓటర్ జాబితా యొక్క ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ మండలంలో పోలింగ్ స్టేషన్ పరిధిలో వేగవంతంగా సాగుతుంది ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియను ఎమ్మార్వో రవికుమార్ వారి సిబ్బందితో వేగ వంతం చేశారు. ఇదివరకే జరిగిన ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో వివరాలు సరిగాలేని ఓటర్లకు నోటీసులు జారీ చేసి మరలవారి వద్దనున్న ప్రభుత్వం ద్వారా జారీచేయబడిన పత్రాలు సమర్పించి ఓటర్ వెరిఫికేషన్ చేయించుకోవాల్సిందిగా సూచించారు. అందులో భాగంగా మంగళ వారం కొండూరు పంచాయతీ సచివాలయం నందు ఎమ్మార్వో రవికుమార్ ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియను నిర్వహించారు నోటీసులు జారీ చేయబడిన ఓటరు నేరుగా వచ్చి వారి వద్ద ఉన్న ప్రభుత్వం జారీ చేయబడిన పత్రాలను సమర్పించి ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేసుకున్నారు. అదేవిధంగా మిగిలిన పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియ షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుందని ఓటర్లు వెరిఫికేషన్ ప్రక్రియకు సహకరించాలని ఎమ్మార్వో రవికుమార్ ఓటర్ విజ్ఞప్తి చేశారు.

## సకలం సుభిక్షంగా చూడు స్వామీ!

**- పవిత్రోత్సవాలు పరిసమాప్తం**



తిరుమల,ఆగస్టు 25ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవారి ఆలయంలో మూడురోజులు జరిగిన మలయప్పస్వామి ఉత్సవర్ల పవిత్రోత్సవాలు మంగళవారం సాయంత్రం మహాపూర్ణాహుతితో పరిసమాప్తమయ్యాయి. ఉదయం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులకు యాగశాలలోహోమాలు వైదిక కార్యక్రమా లను ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. ఉభయ దేవేరులతో మలయప్ప స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఈఓ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

It is for general information that I, Ramapuram Panduranga son of R.Venkateswarlu resident of House No. 18-5-178, Sapthagiri Nagar, KT Road, VTC-Tirupati Dist., Chittoor (Andhra Pradesh) - 517501 declare that name of mine, my wife and my minor daughter have been wrongly writeen as Panduranga, Gowthami and R. Moksha in my minor daughter Ramapuram Moksha aged 17 years in her 10th and 12th Class Educational Documents. That name of mine and my minor daugther has wrongly written as Panduranga, Gowthami and R Moksha in my minor daughter Ramapuram Moksha aged 17 Years in her 10th and 12th Class Educational Documents. That name of mine and my minor daughter has wrongly written as R Panduranga and R Moksha respectively in her Aadhar Card No. 9650-8224-1733. The actual name of mine, my wife and my minor daughter are Ramapuram Panduranga, Ramapuram Gowthami and Ramapuram Moksha Respectively.

1 CTR 5:1 CTR 5.qxd 8/26/2026 1:34 AM Page 1



# జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లులతో...

## స్పెషల్ సీఎస్ వీడియో కాన్ఫిరెన్స్

**తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 25 ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నుండి భూపరిపాలన, రెవెన్యూలకు సంబందించి 22ఏ, వెబ్ ల్యాండ్, పట్టాదారు పాసు బుక్స్ పంపిణి, రీ సర్వే, మాన్యువల్ రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్, పారెస్ట్ ల్యాండ్,గృహ వసతి,ఐవిఆర్ఎస్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ , రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (స్పెషల్ సీఎస్) జి. జయలక్ష్మి నిర్వహించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 22 ఏ,వెబ్ ల్యాండ్, పట్టాదారు పాసు బుక్స్ పంపిణి, రీ సర్వే, మాన్యువల్ రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్,పారెస్ట్ ల్యాండ్, గృహ వసతి,ఐవిఆర్ఎస్ తదితర అంశాలపై ఆంధ్రప్రదేశ్ ల్యాండ్



అడ్మినిస్ట్రేషన్ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (స్పెషల్ సీఎస్) జి. జయలక్ష్మి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్ డి ఓ బానుప్రకాష్ రెడ్డి, ల్యాండ్ అండ్ సర్వే అధికారి రాంప్రసాద్, సెక్షన్ సూపరింటెండెంట్స్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేపు పులిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రపు...

**పులిచెర్ల, ఆగస్టు 25 ప్రభాతవార్త:** పులిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం 27వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, అన్ని శాఖల అధికారులు, అనధికారులు, సహాయ సహకారాలు అందించిన దాతలు, గ్రామస్తులు అందర్ని పేరుపేరున ఆహ్వానిస్తున్నామని, దయచేసి అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## బీసీల రాజ్యాధికారమే లక్ష్యం

-బీపీ మండల్‌కు ఘన నివాళులు



**రేణిగుంట, ఆగస్టు 25 ప్రభాతవార్త:** బీసీల హక్కులు, అభ్యున్నతి కోసం బీపీ మండల్ చేసిన సేవలు చిరస్మరణీయమని జాతీయ బీసీ నాయకుడు వెంకటాద్రి యాదవ్ అన్నారు. బీపీ మండల్ జయంతి సందర్భంగా బహుజనుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వెంకటాద్రి యాదవ్ మాట్లాడుతూ, బీసీల సామాజిక, రాజకీయ, ఆర్థిక అభ్యున్నతికి మండల్ చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. బీసీలకు రాజ్యాంగబద్ధంగా లభించిన రిజర్వేషన్లు వారి హక్కు అని పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో తెలుగు రాష్ట్రాల్లో బీసీల రాజకీయ ప్రాధాన్యాన్ని పెంచి, రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. బీసీ కార్పొరేషన్లకు తగిన నిధులు కేటాయించి, ఆయా కులాల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బీసీల హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు బీసీ, బహుజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ఎస్ఐఆర్ ప్రక్రియకు బ్రేక్



రేణిగుంట, ఆగస్టు 25 ప్రభాతవార్త ముస్లింల పవిత్ర పండుగ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా బుధవారం (ఆగస్టు26) ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో రేణిగుంట మండలంలో నిర్వహించాల్సిన ఎస్ఐఆర్ ప్రక్రియకు ఒకరోజు విరామం ఏర్పడింది. ఈ మేరకు రేణిగుంట తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.బూత్ నంబర్లు 179, 180, 181, 182 పరిధిలో బుధవారం ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహించాల్సి ఉంది. అయితే మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ప్రభుత్వం ఆగస్టు 26వ తేదీని సెలవు దినంగా ప్రకటించడంతో ఆయా బూత్‌లలో జరగాల్సిన ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు తహసీల్దార్ పేర్కొన్నారు.సెలవు కారణంగా ప్రజలు ఎలాంటి అయోమయానికి గురికావద్దని అధికారులు సూచించారు. వాయిదా పడిన ప్రక్రియను సెప్టెంబర్ 3వ తేదీన యథావిధిగా నిర్వహించనున్నట్లు తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ స్పష్టం చేశారు. సంబంధిత బూత్‌ల పరిధిలోని ప్రజలు ఈ విషయాన్ని గమనించి, నిర్ణయించిన తేదీన ప్రక్రియకు హాజరై సహకరించాలని అధికారులు కోరారు.

## నకిలీ బంగారం కుదువ పెట్టి నగదుతో ఉడాయించిన కేటుగాళ్లు

**తిరుపతి క్రైమ్, ఆగస్టు 24, ప్రభాతవార్త:**
నకిలీ బంగారు కుదవబెట్టి నగదుతో ఉడాయించిన ఘటన తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీపురం సర్కిల్లో చోటుచేసుకుంది. ఈస్ట్ సీఐ శ్రీనివాసులు సమాచారం మేరకు 3 కుదువ దుకాణాల్లో దాదాపు 60 గ్రాముల నకిలీ బంగారం పెట్టి 5.24ల రూ నగదు కాజేసి నేరస్థులు వుండాయించారు. ఈ నేరలను తిరుపతి లోని లక్ష్మీపురం సర్కిల్లో ఉన్న భవాని పాన్ బ్రోకర్, దేవేంద్ర పాన్ బ్రోకర్, ఎల్ ఎస్ నగర్‌లో ఉన్న శ్రీవినాయక కుదువ దుకాణాల్లో చోటుచేసుకుంది. కుదవ వ్యాపారాలు కేవలం హాల్ మార్క్ నమ్మి నగలు తీసుకొని మోసపోయామని గ్రహించి ఈస్ట్ పోలీసులను ఆశ్రయించారు. అనంతరం తమ వద్ద అంకిత, భాస్కర్ నాయుడు పేర్లతో ఉన్న ఆధార్ కార్డులను, సీసీటీవీ ఆధారాలను పోలీసులకు అందించారు. కుదవ వ్యాపారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేపట్టారు.

## భగవద్గీత ఆధారంగా సత్యశోధన శక్తి సాధన

**పుత్తూరురూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త:**



భగవద్గీత ఆధారంగా సత్యశోధన-శక్తిసాధన అనే అంశంపై గీతావధాన కళానిధి గీతాచార్య ఎడ్లపల్లి మోహన్‌రావు స్థానిక పుత్తూరు మండలం గోవిందపాళెంలోని శ్రీ విద్య డిగ్రీ కాలేజీలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భగవద్గీత ద్వారా నిత్య జీవితంలో కలిగే సమస్యలకు పరిష్కార మార్గాలను తెలిపి విద్యార్థులను ఉత్తేజ పరిచారు. ఆత్మ, శరీరం, బుద్ధి మనస్సు తత్వాలను, లక్షణాలు, బేధాలను తెలిపారు. సమస్యను అవకాశంగా భావిస్తే శతకోటి సమస్యలకు అనంతకోటి పరిష్కారాలు దొరుకుతుందని, మనిషి శక్తిఅనంతమైనదని ఇది తెలుసుకోలేక మానసిక సంఘర్షణలకు గురవుతూ విలువైన సమయాన్ని శక్తిని కోల్పోతున్నారని తెలిపారు. కార్యక్రమం అనంతరం వారు రచించిన సత్యాశోధన-శక్తిసాధన పుస్తకాని వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాలల చైర్మన్ ఉమామహేశ్వర్, బాల సరస్వతి, ప్రిన్సిపాల్స్ గోపి, మాణిక్యం, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ నాగరాజు, జ్ఞానానంద పాల్గొన్నారు.

## విజయపురంలో జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమం

**విజయపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త:**
విజయపురం జడ్పీ హైస్కూలులో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఆర్పీలు అర్జునకుమార్, బాబు, సురేష్‌బాబు, ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ లక్ష్మి, శ్యామల, జ్ఞానజ్యోతి, పలువురు అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## సమతుల్య ఆహారం అందించడంపై జ్ఞానజ్యోతి శిక్షణ



**చంద్రగిరి, ఆగస్టు 25 ప్రభాతవార్త:**
అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నారులకు అందించాల్సిన సమతుల్య ఆహారంపై అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ఐసిడిఎస్ ప్రదీప తెలిపారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ నెల 11, 12, 13 వరకు, తిరిగి 22, 24, 25 6 శిక్షణా కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రాలలో విద్యార్థులకు విలువలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్య, అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతం, జాతీయ విద్యా విధానం (ఎన్ఈపి-2020) లక్ష్యాలను సాధించడం ప్రధాన ఉద్దేశ్యంగా జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ముగింపు కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పిల్లల సంపూర్ణ అభివృద్ధికి ఆటలు, పాటలు, కథలు, వివిధ సృజనాత్మక కార్యకలాపాలు, భాషా నైపుణ్యాలు, ఆలోచనా శక్తి, భావోద్వేగ నైపుణ్యాల అభివృద్ధిపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. గర్భధారణ దశ నుండే తల్లికి, బిడ్డకు సరైన పోషణ, ఆరోగ్య సంరక్షణ అందించడం వంటి ప్రాధాన్యతలను వివరించినట్లు తెలిపారు. చిన్నారుల అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యంపై ప్రత్యేకంగా వివరించినట్లు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా చిన్నారులలో ప్రాథమిక పాఠశాలకు వెళ్ళడంపై సంసిద్ధతను పెంపొందించి, ఆత్మ విశ్వాసంతో ఆనందంగా అడుగుపెట్టేలా చేయడం తద్వారా ఎన్ఈపి-2020 లక్ష్యాలను సాధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఉషారాణి, ధన, రిసోర్స్ పర్సన్స్ పాకీజ, నాగరాజు, వెంకట నాగులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు...

గ్రామాల్లోకి టీడీపీ శ్రేణులు

**తొట్టంబేడు, ఆగస్టు 25 ప్రభాతవార్త:**



తొట్టంబేడు మండలం రామచంద్రాపురం గ్రామంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ డోర్ టు డోర్ కార్యక్రమం జోరుగా సాగింది. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరుతున్నాయా లేదా అన్నది నేరుగా ప్రజల నుండే తెలుసుకునేందుకు పార్టీ శ్రేణులు ఇంటింటికీ తిరిగారు. తొట్టంబేడు మండల అధ్యక్షుడు రావిళ్ల మునిరాజ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. పెన్షన్లు, రేషన్, ఇళ్ల పట్టాలు తదితర పథకాల అమలు తీరుపై ఆరా తీశారు. కొందరు తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకురాగా, వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అర్హత ఉండి పథకాలు అందని వారి వివరాలను సేకరించి మండల అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ పర్యటనలో కోకన్వీనర్ విజయ్ కుమార్, బూత్ ఇన్‌చార్జ్ మోహన్ నాయుడు, గాలి చలపతి నాయుడు, డి. రామ నాయుడు, భీమల బాస్కర్, చిల్లకూరు. మణి తదితర సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు మధు, సూరిబాబు, కొండ వెంకటేష్, రమేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

**విజయపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త:**
రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని క్లస్టర్ ఇన్‌చార్జి ముని భాస్కర్‌రాజు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ళ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మండలంలో జరిగిన అభివృద్ధి పనులు అక్కడ ప్రజలకు వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో క్లస్టర్ కో-కన్వీనర్ బాబు, యువత నాయకుడు కపిల్, బూత్ ఇన్‌చార్జి మునికృష్ణ, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్విమ్స్ శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలలో...

యంబిబిఎస్ కోర్సులో అడ్మిషన్స్ ప్రక్రియ ప్రారంభం



**తిరుపతి హెల్త్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) యూనివర్శిటి శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలలో యంబిబిఎస్ కోర్సు నందు 2026-27 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైంది. నీట్ ఎంట్రన్స్ ద్వారా (అల్ ఇండియా కోటాలో) ర్యాంకును సాధించిన విద్యార్థిని చిత్తూరుకి చెందిన విద్యార్థిని యంఎల్ భావన స్విమ్స్ శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల నందు యంబిబిఎస్ కోర్సులో మొదటి అడ్మిషన్ పొందారు. ర్యాంకు సాధించి స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్. వి. కుమార్, శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఉమామహేశ్వరరావు మొదటి అడ్మిషన్స్ ఆర్డర్ పత్రాలను విద్యార్థినిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డా. విజయలక్ష్మి, డా శర్వాణి పాల్గొన్నారు.

## పూర్ణాహుతితో ముగిసిన శ్రీకల్యాణ వెంకన్న పవిత్రోత్సవాలు

**తిరుపతిరూరల్, ఆగస్టు25 ప్రభాతవార్త:**
తిరుపతిరూరల్ మండలం తుమ్మలగుంటలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నాలుగురోజుల పాటు నిర్వహించిన పవిత్రోత్సవాలు మంగళవారం పూర్ణాహుతితో ఘనంగా ముగిశాయి. ముగింపు సందర్భంగా ప్రత్యేక వైదిక కార్యక్రమాలు స్నపన తిరుమంజనం, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను గ్రామంలో ఊరేగింపుగా తీసుకెళ్లగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యాగశాలలో పూర్ణాహుతి సమర్పణతో పాటు కుంభప్రోక్షణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ నిర్వాహకులు చెవిరెడ్డి కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

# తిరుపతి డివిజన్

## శ్రీకాళహస్తి, తొట్టంబేడులో స్టాంప్ పేపర్ల కరవు

-వారం రోజులుగా నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ సేవలు..

**తొట్టంబేడు, ఆగస్టు 25 ప్రభాతవార్త:**
సాధారణంగా రూ.10 స్టాంప్ పేపర్ మీద జరిగే చిన్న అఫిడవిట్ నుండి రూ.100 పేపర్ మీద జరిగే అగ్రిమెంట్ వరకు ప్రజల నిత్య జీవితంలో ప్రతి చిన్న ప్రభుత్వ పనికి అవసరమయ్యే స్టాంప్ పేపర్లే ఇప్పుడు శ్రీకాళహస్తిలో కనిపించడం లేదు.గత వారం రోజులుగా పట్టణంలోని స్టాంప్ వెండర్ల వద్ద 10, 20, 50, 100 రూపాయల పేపర్లు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో సామాన్యుడి పనులన్నీ స్తంభించిపోయాయి. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఆస్తి కొనుగోలు, అమ్మకాల అగ్రిమెంట్లకు స్టాంప్ పేపర్లు లేక రిజిస్ట్రేషన్లు వాయిదా పడుతున్నాయి. అదేవిధంగా పురపాలక కార్యాలయంలో ఇంటి పన్ను పేరు మార్పిడి, కొత్త పన్ను అసెస్‌మెంట్‌లకు అఫిడవిట్లు ఇవ్వలేక ప్రజలు తిప్పలుపడుతున్నారు.విద్యుత్ శాఖలో కొత్త కరెంటు కనెక్షన్, మీటర్ పేరు మార్పిడికి నోటరీ పత్రాలు లేక అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. కోర్టులో నకళ్లు, వకాలత్ నామాలకు సైతం పేపర్లు దొరకడం లేదని న్యాయవాదులు వాపోతున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు స్టాంప్ వెండర్ల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదని, తిరుపతికి వెళ్లినా అక్కడా ఇదే పరిస్థితి ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్టాంప్ పేపర్ల కొరతపై స్టాంప్ వెండర్లను వివరణ కోరగా, జిల్లా ట్రెజరీ నుండి సరఫరా నిలిచిపోయిందని, తమకు స్టాక్ రావడం లేదని చెబుతున్నారు. ఇది సాంకేతిక సమస్యో, సరఫరా లోపమో తెలియదు కానీ, ఇబ్బంది పడేది మాత్రం సామాన్య ప్రజలే. సంబంధిత జిల్లా అధికారులు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ వెంటనే స్పందించి స్టాక్‌ను పునరుద్ధరించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని శ్రీకాళహస్తి ప్రజలు కోరుతున్నారు.

## టెట్ పరీక్ష ఆఫ్ లైన్లో జరగాలి

**శ్రీకాళహస్తి ఆగస్టు 25 ప్రభాతవార్త:**




టెట్ పరీక్ష ఆన్లైన్లో కాకుండా ఆఫ్ లైన్లో నిర్వహించాలని యుటిఎఫ్ జిల్లా కోశాధికారి,శ్రీకాళహస్తి బాధ్యులు మోహన్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఎంఆర్సి కార్యాలయం వద్ద మంగళవారం టెట్ పరీక్షకు వ్యతిరేకంగా యుటిఎఫ్ డివిజన్ స్థాయి నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మోహన్ బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరికీ క్వాలిఫైయింగ్ మార్కులు సమానంగా ఉండాలన్నారు. ఏ సబ్జెక్టుకు సంబంధించిన వారికి ఆ సబ్జెక్టులోనే పరీక్ష నిర్వహించాలన్నారు. యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు కుమార్ స్వామి, జిల్లా కార్యదర్శి విజయశ్రీ, ఆదినారాయణ, హేమాంబరధరరావు, జీ. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆకాంక్షించారు. క్రీడాకారులకు ప్రభుత్వం, శాప్ అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. పద్మావతి మహిళా యూనివర్సిటీలో అండర్ 17 కోకో గాల్స్ ప్రకాశం జిల్లా పై నంద్యాల జిల్లా 5 పాయింట్లతో గెలిచారు. పద్మావతి మహిళా యూనివర్సిటీలో అండర్ 23 గర్ల్స్ వాలీబాల్ నెల్లూరు పై బాపట్ల జిల్లా 2521, 2521 తో వరుస చెట్లతో గెలిచారు. పద్మావతి మహిళా యూనివర్సిటీలో అండర్ 17 కోకో గాల్స్ కాకినాడ పై చిత్తూరు జిల్లా 8 పాయింట్లతో గెలుపొందారు.

## ప్రదోష నందీశ్వరునికి విశేష అభిషేకం

**నాగలాపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త:**



నాగలాపురం మండలంలోని సురుటుపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం ప్రదోష పూజలు వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని ప్రదోష నందీశ్వరునికి సాయంత్రం 5.30 గంటలకు విశేష పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో నందీశ్వరుని సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ప్రదోష పూజలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ డి.పద్మనాభరాజు, ఆలయ ఈవో పి.లత, ట్రస్టు బోర్డు సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం స్వామివారికి నైవేద్యం సమర్పించి భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.

## నిత్య ధ్యాన సాధనతో ఆరోగ్యకర జీవనం

**తిరుపతి కలెక్టరేట్,ఆగస్టు 25 ప్రభాతవార్త:**



నేటి ఆధునిక సమాజంలో పరుగుల జీవితన పయనంలో మానవులు అనేక ఒత్తిళ్లతో మానసిక ఆందోళనలకు గురవుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు నిత్య ధ్యాన సాధన చేయడంతో ఆరోగ్యకర జీవనాన్ని పొందవచ్చని పలువురు సీనియర్ పిరమిడ్ మాస్టర్లు పిలుపునిచ్చారు. ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ పీఎంసీ ఆధ్వర్యంలో మహతికళాక్షేత్రంలో చేపడుతున్న ధ్యాన మహాయజ్ఞం మంగళవారంతో నాలుగవ రోజుకు చేరింది. ఉదయం సామూహిక అఖండ సంగీత నాథ ధ్యానంతో కార్యక్రమం ఆరంభమైంది. ఈ సందర్భంగా వయొలిన్ గణేష్ బృందం అద్భుతమైన సంగీత నాథ ధ్యానంతో సభికులను ఓలలాడించారు. తర్వాత ధ్యానులు, ధ్యాన సాధకులు ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ ధ్యాన సాధన చేశారు. ఈ సందర్భంగా సీనియర్ పిరమిడ్ మాస్టర్లు, ధ్యాన రత్న గజ్జల రామసుబ్బారెడ్డి, కాటంరెడ్డి కొండారెడ్డి మాట్లాడుతూ బ్రహ్మర్షి పత్రీజీ ఆశయాలకు అనుగుణంగా ధ్యాన సాధనతో తమ జీవితంలో వచ్చిన మార్పులను, అనుభవాలను తెలియజేశారు. అనంతరం సద్గురు స్పిరిచ్చువల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు భీమనేని వంశీకిరణ్ స్పిచ్చువల్ సైన్స్ గురించి వివరించారు. పీఎంసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ పీఎంసీ బ్రహ్మర్షి పత్రీజీకి ప్రతిరూపమైన పీఎంసీ వేలాది మంది ధ్యానులు, సాధనకుల సహకారంతో విజయవంతంగా కొనసాగుతూ ప్రపంచంలోని కోట్లాది మందికి ధ్యానాన్ని అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎంసీ ట్రస్ట్ చైర్మన్ జక్కా రాఘవరావు, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ బాలకృష్ణ, వందలాది మంది ధ్యానులు, ధ్యాన సాధకులు పాల్గొన్నారు.

## ఆగస్టు 26న ఆర్వీ కుమార్ వీడ్కోలు సభ

**తిరుపతి హెల్త్, ఆగస్టు 25 ప్రభాతవార్త :** స్విమ్స్ డైరెక్టర్ కమ్‌వైస్ ఛాన్సలర్ (ఎఫ్ఏసి)గా బర్డ్ ట్రస్ట్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ జి. జగదీష్ తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్) డైరెక్టర్ కమ్‌వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆర్.వి. కుమార్ పదవీకాలం పూర్తయిన నేపథ్యంలో ఆగస్టు 26న బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు స్విమ్స్ ఓపిడి బ్లాక్‌లోని శ్రీ పద్మావతి ఆడిటోరియంలో వీడ్కోలు సభ ఏర్పాటు చేసినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలిపారు. తిరుపతిలోని బర్డ్ ట్రస్ట్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ జి. జగదీష్‌కి స్విమ్స్ డైరెక్టర్ కమ్‌వైస్ ఛాన్సలర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం

**పులిచెర్ల, ఆగస్టు 25 ప్రభాతవార్త:**
పులిచెర్ల మండలంలోని వెంకటదాసరిపల్లి గ్రామంలో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా వ్యవసాయాధికారి మురళి మాట్లాడుతూ క్రింది ముఖ్యాంశాలను రైతులకు తెలియజేశారు. ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా వరికి బదులుగా రాగి, సజ్జ, జొన్న పంటలను సాగు చేయాలి. అలాగే వేరుశెనగ పంటకు బదులుగా పెసర, మినుము, అలసంద వంటి పంటలను సాగు చేయడం ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందవచ్చని సూచించారు. పంట బెట్ట (ఎండ తీవ్రత) స్థితిలో ఉన్నప్పుడు లీటరు నీటికి 5 గ్రాముల పొటాషియం నైట్రేట్ లేదా 20 గ్రాముల యూరియా కలిపి పిచికారీ చేయాలన్నారు. జీవన ఎరువులు, బయో పెస్టిసైడ్లతో విత్తన శుద్ధి చేయడం వల్ల ప్రతికూల వాతావరణ పరిస్థితులను పంట బలంగా తట్టుకుంటుందని తెలిపారు. బిందు తుంపర్ల సేద్యం పద్ధతులను పాటించడం ద్వారా 40 శాతం నుండి 60 శాతం వరకు నీటిని పొదుపు చేస్తూ, ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసుకోవచ్చని తెలిపారు. ముందస్తు పొడి విత్తనం వర్షకాలానికి 12 వారాల ముందే పొడి నేలలో విత్తనాలు నాటడం వల్ల వేర్లు బలంగా పెరిగి బెట్టను సమర్థవంతంగా తట్టుకుంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు (చిత్తూరు) డి. ఉమ, మార్కెండ్ ఓం శ్రీరాములు, ఇతర వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమరావతి ఛాంపియన్‌షిప్...

## ఆర్చరీ ప్రాక్టీస్ సెషన్‌ను ప్రారంభించిన శాప్ చైర్మన్





**తిరుపతి క్రీడ, ఆగస్టు 25 ప్రభాతవార్త:**
తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర స్కూల్ క్యాంపస్‌లో నిర్వహిస్తున్న అమరావతి ఛాంపియన్‌షిప్ రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ముందు నిర్వహించిన ప్రాక్టీస్ సెషన్‌ను శాప్ చైర్మన్ రవి నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇండియన్ బౌ, రికర్వ్, కాంపౌండ్ విభాగాల్లో అండర్-17, అండర్-23 పోటీల్లో పాల్గొననున్న క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు. క్రీడాకారులతో ముచ్చటిస్తూ వారి శిక్షణ, లక్ష్యాలు, పోటీలకు చేసిన సన్నద్ధత గురించి తెలుసుకున్నారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, క్రమశిక్షణతో సాధన చేస్తూ తమ ప్రతిభను చాటుకోవాలని, రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు ప్రభుత్వం, శాప్ అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. పద్మావతి మహిళా యూనివర్సిటీలో అండర్ 17 కోకో గాల్స్ ప్రకాశం జిల్లా పై నంద్యాల జిల్లా 5 పాయింట్లతో గెలిచారు. పద్మావతి మహిళా యూనివర్సిటీలో అండర్ 23 గర్ల్స్ వాలీబాల్ నెల్లూరు పై బాపట్ల జిల్లా 2521, 2521 తో వరుస చెట్లతో గెలిచారు. పద్మావతి మహిళా యూనివర్సిటీలో అండర్ 17 కోకో గాల్స్ కాకినాడ పై చిత్తూరు జిల్లా 8 పాయింట్లతో గెలుపొందారు.